లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:305 ఆదివారం 28-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ప్రజాభిప్రాయానికే పెద్దపీట

- జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పుచేర్పులు
- 927 అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘ చర్చ
- నెల్లూరు జిల్లాకే గూడూరు...
-నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
-మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
-జిల్లాల పునర్విభజనపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ





**అమరావతి, డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల కాగా... దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా... వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యధావిధిగానే...

-శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం

-అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం

-కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం

-అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం

-కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...

-పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు

-చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం

-చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు

-శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాట

-కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం

-పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం



**గుంటూరు, డిసెంబరు 27 లక్ష్యం న్యూస్**

మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. రాజకీయ పార్టీలు, వృత్తి పరమైన సంస్థలలో "పోష్ చట్టం" అమలు అవసరం అనే అంశంపై మహిళా కమిషన్ కార్యాలయంలో న్యాయవాదుల సౌజన్యంతో అభిప్రాయ వ్యక్తీకరణ (రాష్ట్రుతీఅఅస్త్ర శీట ప్త్రశీబస్త్రష్త్రం) జరిగింది.అనంతరం నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు పని ప్రదేశాల్లో మహిళల రక్షణ, భద్రతపై అనేక తీర్పులు వెలువరించిందన్నారు. చట్టం అమలులో ఇంకా పూర్తి స్థాయి శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. పని ప్రదేశంలో రక్షణ లేదనే భావన ఇప్పటికీ ఉందని, ఇది రాజకీయ పార్టీలలోనూ, బార్ అసోసియేషన్ లలోను, విద్యా సంస్థలు తదితర అన్ని ప్రదేశాల్లో అమలు జరగాలని చర్చించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అసంఘటిత రంగంలో పరిస్థితులు కూడా అంచనా వేయవచ్చన్నారు. చట్టాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అయినా కేసులు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు కూడా వర్క్ ప్లేస్ గా వస్తుందని చెప్పారు. లైంగిక వేధింపులు పెరగటం, మహిళల రక్షణ, భద్రత అంశాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పోష్ చట్టం అమలుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. విద్యా సంస్థలలో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి వాటి పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని, విద్యా సంస్కరణలను ప్రభుత్వం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బాగా జరుగుతుందని అన్నారు.

## నాడు రాజకీయ తరగతులు...
# నేడు విద్యా బుద్ధులు...

- గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు
- విలువలతో కూడిన విద్యను అభ్యసించండ
- కార్యకర్తల పిల్లలకు చదవు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం
- దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి
- ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది
- ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు



**హైదరాబాద్, డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం"రూజ 11 బ్యాచులు, జదీూజు 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి...

# ఉద్యోగుల సంక్షేమానికి
## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కూటమి కాలంలో 287 మంది అర్హులకు కారుణ్య నియామకాలు
- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి
- వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో జాప్యం ఉండకూడదు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విశాఖపట్నం ,లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కు చెందిన సీఓఈఈటీ భవనంలో మంత్రి గొట్టిపాటి ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో శనివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీడీసీఎల్ పరిధిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 34 మంది అర్హులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. కూటమి ఏర్పడిన 18 నెలల కాలంలో ఇప్పటి వరకు 287 మందికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోందన్నారు. ఉద్యోగ నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలను ప్రవేశపెట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. సమర్థత, పారదర్శకత, వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సౌర శక్తిని ప్రోత్సహిస్తూ గతంలో విద్యుత్ లేని గ్రామాలు, గిరిజన ఆవాసాలకు వెలుగులు నింపుతున్నామని మంత్రి తెలిపారు. వినియోగదారులపై అదనపు భారం మోపకుండా విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని, ఇప్పటికే 13 పైసల టారిఫ్ ట్రూ-డౌన్ సాధించామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా జరిగేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో అమలు చేస్తున్న ఆర్‌డీఎస్ఎస్ (Revamped Distribution Sector Scheme) పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు.

# తిరుమల వెంకన్నకు
# వైసీపీ ముఠా ద్రోహం చేస్తోంది.

- తిరుమలపై తప్పుడు వదంతులు.. వైసీపీ ముఠా ఆగడాలకు అడ్డకట్ట వేయాలి
- ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



**టీడీపీ కేంద్ర కార్యాలయం, మంగళగిరి లక్ష్యం న్యూస్**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా.. పది రోజులు ఏకాదశి దర్శనాలు సవ్యంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముగ్గురు వ్యక్తులతో కమిటీ వేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత ఏర్పాట్లు పరిశీలించారని తెలిపారు. భక్తుల చాటున వైసీపీ ముఠా తిరుమలకు వచ్చి తప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొన్న సాక్షి మీడియాలో తిరుమల తొక్కిసలాట ఘటన అనే వార్తను ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమలలో ప్రశాంత వాతావరణం ఉందని.. అలాంటిది ఏం జరగలేదని వివరించారు. ఫేక్ ప్రచారాలకు వైసీపీ కేరాఫ్ అడ్రాస్ గా మారిందని విమర్శించారు. తాడేపల్లి పెద్ద జగన్మోహన్ రెడ్డి ఇలాంటి ఫేక్ ఆర్టిస్టులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాకినాడ వైసీపీ కార్యకర్త ఇలానే తప్పుడు వదంతులు సృష్టించారని పేర్కొన్నారు. టీటీడీ గురించి వైసీపీ చేస్తోన్న తప్పుడు ప్రచారాలను భక్తులు ఖండించాలని సూచించారు. నెయ్యి నుంచి తల నీలాల వరకు కుంభకోణాలువైసీపీ పార్టీ అధికారం పేరుతో తిరుమలను ఆర్థిక వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. నెయ్యి నుంచి తల నీలాల వరకు వైసీపీ చెయ్యని కుంభకోణం లేదని విమర్శించారు. లడ్డు, శాలువాలు, బంగారం తాపడం పేరుతో అనేక కుంభకోణాలకు తెర తీశారని మండిపడ్డారు. వైసీపీ చేసిన నేరాలకు జైలు శిక్ష ఎలైనా తప్పదని.. కనీసం చెంపలు వేసుకొని దేవుని దృష్టిలోనైనా పడాలని పేర్కొన్నారు. గతంలో లడ్డు కల్తీ గురించి ప్రతిపక్షంలోనే ఉన్నప్పుడే చెప్పామని.. అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని బయటకు తీశామని వివరించారు.

# రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే

- ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా?
- వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోంది
- అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు
- గర్భిణీని దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారు.
-శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన.. రాష్ట్రంలో ఎటువంటి హింస సహించదు, ఉపేక్షించదు1
-హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



**ఎన్టీఆర్ భవన్, మంగళగిరి లక్ష్యం న్యూస్**

రాజకీయ ముసుగులో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శిస్తున్న ఉన్మాదపు చర్యలపై రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజానికి హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైఎస్ఆర్సిపి నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైఎస్ఆర్సిపి శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఒక సైకో తత్వానికి పరాకాష్ట. కేవలం కత్తుల ప్రదర్శనతో ఆగకుండా, ఆ కత్తులతోనే మూగజీవాలను బలి ఇచ్చి, ఆ రక్తాన్ని తమ నాయకుడి ఫ్లెక్సీలకు అభిషేకం చేయడం అత్యంత అమానుషం.

## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం




(మొదటిపేజీ తరువాయి )

చిన్నతనం నుండే సరైన ఆలోచన కల్పించడం వలన లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఉత్పన్నం కావని అభిప్రాయపడ్డారు. సామాజిక కళంకం (రాశీఎఖ్రుశ్రీ ర్‌అస్త్రమ్రు) కలుగుతుందనే ఆలోచనతో బయటకు చెప్పకుండా ఉండటం కూడా జరుగుతుందని చెప్పారు. కుటుంబాల్లో ఆలోచన విధానం మరాలన్నారు. సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. మహిళా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనే నెపంతో ఆ చట్టాలను నిర్వీర్యం చేయకూడదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చట్టాలను మార్పు చేసి అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశం నిర్వచనం విస్తృతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, క్యాంటీన్, బార్ అసోసియేషన్ లు, డిజిటల్ ప్లాట్ ఫామ్ లు తదితర అన్ని ప్రదేశాలు పని ప్రదేశంగా ఉంటుందని చెప్పారు. రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు ప్రజల కంటే దూర దృష్టి కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పాటిస్తున్నాయని పేర్కొన్నారు. 20 శాతం మహిళలు న్యాయ వ్యవస్థ లో ఉన్నారని, క్రింద స్థాయి కోర్టులలో 50 శాతం వరకు ఉన్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణపై విశ్వాసం కలిగించాలన్నారు. "చదువుకున్న వారమే, విజ్ఞాన వంతులమే" అయినా ఎందుకు వేధింపులు జరుగుతున్నాయి - సమాజంలో మార్చాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. పెద్ద స్థాయిలో ఉన్నవారికి కూడా వేధింపులు తప్పడం లేదని, మహిళల్లో ఉన్న పురుష ఆధిక్య ఆలోచనలు మారాలన్నారు. ఇతర న్యాయవాదుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రతి ప్రదేశాన్ని పని ప్రదేశంగా గుర్తించాలని, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎక్కువ ప్రసారం చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని, చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావాలని, పాఠ్యాంశాల్లో భాగం చేయాలని, పని కోసం వెళ్ళే ప్రదేశం కూడా సురక్షితం కావాలని, తప్పు జరిగితే ఆధారాలు ఉండటం లేదని, ప్రత్యేక కోర్టులు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ సిఫారసు చేసిన అంశాలతో కూడిన పత్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందజేశారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజీ తరువాయి )

ఫేజ్1 పనులను వేగవంతంగా పూర్తిచేసి ఫేజ్2కు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పనుల నాణ్యత, గడువులపై కఠిన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో నిర్మిస్తున్న కొత్త సబ్‌స్టేషన్ల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. మార్చి 2026 నాటికి సుమారు 60కు పైగా సబ్‌స్టేషన్లు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి అంతరాయాలు తగ్గుతాయని వారు పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టి రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్ల సంఖ్య పెంచాలని, దానికి తగిన కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవ తప్పిదాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండండి...విద్యుత్ శాఖలో మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల



నివారణకు ఈపీడీసీఎల్ అధికారులు అభివృద్ధి చేసిన కొత్త యాప్ గురించి సీఎండీ పృథ్వీ తేజ్., మంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు ఉద్యోగుల భద్రతను మెరుగుపరచవచ్చని మంత్రికి తెలిపారు. వినియోగదారులు కేంద్రంగా పనిచేస్తూ సేవల నాణ్యతను పెంచాలని, పారదర్శకత, బాధ్యతతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఎల్ఏ లు పల్లా శ్రీనివాసరావు, పి. విష్ణుకుమార్ రాజు, సంస్థ డైరెక్టర్లు టి. వి. సూర్యప్రకాష్, ఎస్. హరిబాబు, సీజీఎం లు, ఎస్ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్నకు వైసీపీ ముఠా ద్రోహం చేస్తోంది.

(మొదటిపేజీ తరువాయి )

కోట్లు కొల్లగొట్టే జగన్మోహన్ రెడ్డికి పరకామణి చిన్న కేసులానే కనిపిస్తుంది.తండ్రి అధికారం అడ్డం పెట్టుకొని కోట్లు కొల్లగొట్టిన జగన్మోహన్ రెడ్డికి పరకామణి చిన్న కేసులానే కనిపిస్తుందని రాంప్రసాద్ అన్నారు. పరకామణి వ్యవహారంపై ప్రత్యేక ఎఫ్.ఐ.ఆర్ వేయాలని గౌరవ హైకోర్టు చెప్పిందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఈ కేసు గురించి హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై జగన్ ఇలా మాట్లాడటం సరైనది కాదని సూచించారు. కోట్లాది మంది మనోభావాలు దెబ్బతీసిన జగన్.. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగలను సైతం దొరలా చూపించే నీచ సంస్కృతి వైసీపీ పార్టీదని హేద్దేవా చేశారు. పట్ట పగలే దొంగతనం చేసే సమర్థత వైసీపీ పార్టీకే చెందుతుందని విమర్శించారు. జగన్ హయంలో దేవాలయాలు ధ్వంసంవైసీపీ హయంలో దేవాలయం, పురోహితులపై దాడులు నిత్యకృత్యం అయ్యేవని ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో అనేక దేవాలయాలకు రక్షణ కరువైందన్నారు. బ్రిటిష్ పరిపాలనలో క్షేమంగా ఉన్న మన దేవాలయాలు జగన్ పరిపాలనలో ధ్వంసం అయ్యాయని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో దేవాలయాలకు , పురోహితులకు రక్షణ లభించిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టిన తరువాత ఒక్క దేవాలయంపై దాడి జరిగిందా? అని వైసీపీ వాళ్లను ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి హిందూ మతంపై విశ్వాసం లేదని.. అందుకే అన్యమతస్థుడైన భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లకు అధికారం ఇచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గతంలో వెంకటేశ్వర స్వామి వారిపై భూమన చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. గతంలో వైఎస్. రాజశేఖర్ రెడ్డి కూడా ఇలానే మాట్లాడని గుర్తు చేశారు. శ్రీవారి గురించి మాట్లాడినప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. తిరుమల గోశాలలో గోవులు క్షేమంగానే ఉన్నాయని తెలిపారు. వైసీపీ అనవసర విష ప్రచారాలు చేస్తోందని... తిరుమలపై వైసీపీ ఫేక్ ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నాడు రాజకీయ తరగతులు...

# నేడు విద్యా బుద్ధులు...




(మొదటిపేజీ తరువాయి )



ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు. నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు"నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్శిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను. అయిష్టంగా హెరిటెజ్ బాధ్యతలు తీసుకున్న నారా భువనేశ్వరి ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారు. పట్టుదలతో హెరిటేజ్ సంస్థను నడిపించారు. నేను ఇంకా పేపర్ చూసి స్పీచ్ ఇస్తున్నాను... భువనేశ్వరి ట్యాబ్ చూసి స్పీచ్ ఇస్తున్నారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను... భువనేశ్వరి టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎన్టీఆర్ మాదిరిగా భువనేశ్వరికి పట్టుదల ఉంది... మొండితనమూ ఉంది. భువనేశ్వరి ఏదైనా చేయాలని సంకల్పం తీసుకుంటే పట్టుదలతో చేస్తారు. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ట్రస్టీగా, హెరిటెజ్ ఎండీగా భువనేశ్వరి చాలా విజయాలు సాధించారు. నేను సీఎంగా, పార్టీ అధ్యక్షునిగా పని చేస్తున్నాను... కానీ భువనేశ్వరి చాలా పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భువనేశ్వరి చేస్తున్న కృషికి లండన్ లో ఇన్సిటిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ రెండు అవార్డులు ఇచ్చింది. వ్యక్తిగత అవార్డుతోపాటు... హెరిటెజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు గోల్డెన్ పీకాక్ అవార్డు ఇచ్చారు."అని ముఖ్యమంత్రి చెప్పారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవలందిస్తున్నాం : భువనేశ్వరిఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ..."విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం. మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు.. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కులు పని చేస్తున్నాయి. పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నాం. స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది... ఇదే ఎన్టీఆర్ కు మేం ఇచ్చే నివాళి. ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి. కోట్లాది మంది హృదయాలను ఎన్టీఆర్ గెలుచుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం."అని భువనేశ్వరి అన్నారు.స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు...ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష్ణ వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హోస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల ఎన్యూవల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటెజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే

(మొదటిపేజీ తరువాయి )

ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజానికి ఏం సందేశాన్ని ఇస్తున్నాయని ప్రశ్నించారు. "రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోంది. అధికారం కోల్పోయినా ఇంకా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించడానికి, ప్రజల్లో అలజడి సృష్టించడానికి ఎంతటి నేరానికైనా వీరు వెనకాడటం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు."ఇంట్లో పిల్లల లేదా పెద్దల పుట్టినరోజులు మనందరం ఎంతో పవిత్రంగా, ప్రేమగా జరుపుకుంటాం. కానీ వైఎస్ఆర్సిపి నాయకులు గంగమ్మ జాతరలో పొట్టేలును కోసినట్లుగా వీధుల్లో కత్తులు తిప్పుతూ రౌడీయిజం చేయడం దారుణం. ఇలాంటి ఉన్మాద చర్యలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల సమక్షంలోనే వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ, సమాజంలో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో సాగుతున్న ఈ "ఫ్యాక్షన్ సంస్కృతి" రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ట. గర్భిణీలకు గౌరవం ఇచ్చే మన సంస్కృతిని మంటగలిపి, పసికందు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సైకోలపై కఠిన చర్యలు తప్పవు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోంది.మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. "2029లో ఇలాగే నరుకుతాం" అని బహిరంగంగా ఫ్లెక్సీలు కట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. గర్భిణీపై దాడి చేసిన వ్యక్తిని కాపాడటానికి, అతను జనసేన కార్యకర్త అని వైఎస్ఆర్సిపి నేతలు అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. జగన్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన వారు టపాసులు ఎందుకు కాలుస్తారో ఆ మాత్రం ఇంగితం లేదా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఫ్యాక్షనిజాన్ని, మత విద్వేషాలను ఉక్కుపాదంతో అణిచివేసి రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచారు. కానీ నేడు వైఎస్ఆర్సిపి రాజకీయ ముసుగులో కొత్త తరహా రౌడీయిజాన్ని పురికొల్పుతూ, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోంది. క్రోనలాజికల్ డేటా ప్రకారం చూస్తే, ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో 18 ఏళ్ల లోపు పిల్లలు కూడా కత్తులు పట్టుకుని రోడ్ల మీదకు వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గంజాయితో యువతను పాడుచేసిన జగన్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి వారిని నేరస్థులుగా మారుస్తున్నారు. మీ పిల్లలను ఏ పార్టీ వెనుక పంపిస్తున్నారో ఆలోచించుకోవాలి. ఆస్తి కోసం సొంత తల్లిని, చెల్లిని కోర్టులకు ఈడ్చిన వ్యక్తి, రేపు మీ పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటే రక్షిస్తాడని అనుకోవడం భ్రమ. అరాచక శక్తుల వెనుక పంపి పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులను కోరారు. డాక్టర్ సుధాకర్ వేధింపులు, ఎమ్మెల్సీ అనంతబాబు ద్వారా డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య (డోర్ డెలివరీ), చెల్లిని ఏడిపించారని ప్రశ్నించిన అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటనలు మర్చిపోలేం. అధికారంలో ఉన్నా లేకపోయినా హింసను ప్రేరేపించడమే వైఎస్ఆర్సిపి నైజం. 11 సీట్లకు పరిమితం చేసినా ప్రజల తీర్పులో మార్పు రాలేదని, ఇంకా ఉన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. "నాయకుడిగా పక్కన పెట్టు.. కనీసం మనిషిగా ఇలాంటి హింసను ఎలా సమర్థిస్తావు?" అని జగన్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేదలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు మెడికల్ కాలేజీలను నిర్మిస్తుంటే, టెండర్లు వేసే వారిని అరెస్ట్ చేస్తానంటూ జగన్ బెదిరించడం ఆయన వినాశకర ఆలోచనలకు నిదర్శనం. గతంలో లాగే మళ్లీ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్మోహన్ రెడ్డి తన మనుషులను పంపి ఎన్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా, వారిని ఎలా అరికట్టాలో మాకు తెలుసు. ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు నాయుడు గారు, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని "రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలో లాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ 4% తగ్గింది. శాంతిభద్రతలు బాగున్నాయి కాబట్టే గూగుల్ వంటి డేటా సెంటర్లు, భారీ పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ తన రౌడీ మూకలతో అలజడి సృష్టించాలని చూస్తున్నారు. బాబాయి హత్యను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చి, ఎంతోమంది ప్రాణాలను తీసి, అవినీతికి పాల్పడిన చరిత్ర జగన్ ది. 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాకుండా యువతను సైకోలుగా మారుస్తున్నారు. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. కత్తులు పట్టుకునే నాయకుడి వెనుక మీ పిల్లలను పంపి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. భరోసా ఇచ్చే నాయకుడిని ఎంచుకోండి. 17, 18 ఏళ్ల వయసున్న పిల్లలు ఇంటర్, డిగ్రీ చదువుకుంటూ రేపు పొద్దున తమను చూసుకుంటారని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అటువంటి బిడ్డల చేతికి కత్తులు ఇచ్చి, రక్తాభిషేకాలు చేయించి వారిని జైలు పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబాలకు ఏం సమాధానం చెప్తారు? అని ప్రశ్నించారు. కార్యకర్తలు తప్పు చేస్తే సరిదిద్దాల్సింది పోయి, "రప్పా రప్పా నరుకుతామంటే తప్పేంటి?" అని ఆ పార్టీ అగ్రనేతలే మాట్లాడటం వారి ఉన్మాదానికి నిదర్శనం. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ మాటలో సంస్కారం ఉండాలని, మనం మాట్లాడే మాట కోట్లాది మందికి ఆదర్శంగా ఉండాలని మాకు నేర్పిస్తారు. బహిరంగంగా కత్తులు పట్టుకుని తిరగడం 'ఆర్మ్స్ యాక్ట్' కింద నేరం. ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చట్టం ముందు ఎవరూ అతిథులు కాదు, నేరస్థులు మాత్రమే. అనకాపల్లి జిల్లాలో రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయడంపై స్పందిస్తూ.. పోలీసులు పూర్తి ఆధారాలతో, చట్టపరమైన నిబంధనల ప్రకారమే చర్యలు



తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. 19 కేసులు ఉన్నా కూడా బుద్ధి మారని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం తప్పేమీ కాదని, కోర్టులు కూడా దీనిని గమనిస్తాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఫ్యాక్షనిజాన్ని అణిచివేసే క్రమంలో సొంత పార్టీ వారైనా సరే తప్పు చేస్తే కేసులు పెట్టిన చరిత్ర ఉంది. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు. రౌడీయిజం చేస్తూ, కత్తులతో రోడ్ల మీద తిరుగుతామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అవసరమైతే అటువంటి వారిని రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనకాడం. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం మా ఉద్దేశం అయితే, వారిని జైలు పాలు చేయడం వైఎస్ఆర్సిపి ఉద్దేశం. ఇలాంటి కత్తులు పట్టించే నాయకుల వెనుక వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని" అని యువతకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఆటంకం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదు. అది వైఎస్ఆర్సిపి అయినా, టిడిపి అయినా, జనసేన లేదా బిజెపి అయినా.. ఎవరైనా సరే రోడ్ల మీద ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. లా అండ్ ఆర్డర్ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. ఈ ఒకటిన్నర ఏళ్లలో లక్షల కోట్ల పెట్టుబడులు, వేల ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తున్నాయి. గూగుల్ వంటి డేటా సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. ప్రజల్లో భద్రతా భావం పెరిగింది. ఈ నమ్మకాన్ని దెబ్బతీసి, రాష్ట్ర ఉనికిని ప్రమాదంలో నెట్టడానికే జగన్మోహన్ రెడ్డి తన రౌడీ మూకలతో అలజడి సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11,12 నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే పద్ధతిలో జంతుబలులు, కత్తులతో ప్రదర్శనలు జరిగాయంటే.. ఇది యాదృచ్ఛికం కాదు, ముందస్తుగా పన్నిన కుట్ర అని స్పష్టమవుతోంది. రోడ్ల మీద మూగజీవాలను నరుకుతూ వీడియోలు తీయడం ఆ పార్టీ సైకో తత్వానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి చిన్న పిల్లల చేతికి కత్తులు ఇచ్చి జైలు పాలు చేస్తున్నారు. రేపు ఆ పిల్లలకు ఉద్యోగాలు రావు, భవిష్యత్తు శూన్యమవుతుంది. దీనికి విరుద్ధంగా మా నాయకుడు లోకేష్ బాబు గారి విజ్ఞతను గమనించండి. ఎక్కడైనా చిన్న పిల్లలు పార్టీ జెండా పట్టుకున్నా, పార్టీ టీషర్టులు వేసుకున్నా.. "రేయ్! నీకు చదువుకునే వయసు, రాజకీయాలు ఎందుకు?" అని జెండా పక్కన పెట్టించి చదువుకోమని పంపించే సంస్కృతి మాది. ఏ నాయకుడు మన బిడ్డల భవిష్యత్తు కోరుకుంటున్నాడు, ఏ నాయకుడు వారిని నేరస్థులుగా మారుస్తున్నాడు అన్నది తల్లిదండ్రులు ఆలోచించాలి. ఇటువంటి ఉన్మాద రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం అంటే మన బిడ్డల భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమే. "రాజకీయ పార్టీ నాయకుడిగా కాకుండా, ఒక బాధ్యత గల పౌరురాలిగా చెబుతున్నాను.. ఇలాంటి సైకోయిజాన్ని ప్రజలు గ్రహించాలి. చట్టాన్ని అతిక్రమించే ఎవరినైనా సరే కటకటాల వెనక్కి నెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## రాజధాని రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులతో

# ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు

దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన సీఎం-న్-8 రహదారి విషయమై నిన్న తుళ్లూరు మండలం, మందడంలో రైతులతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సమావేశం. -సమావేశంలో పాల్గొన్న సమయంలోనే గుండెపోటుతో కుప్పకూలిన రామారావు. - ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందిన రామారావు - రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి-ప్రభుత్వం అండగా ఉంటుందని రామారావు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన సీఎం - రామారావు కుటుంబానికి అండగా ఉండాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు సూచించిన సీఎం చంద్రబాబు.

## గంజాయి, డ్రగ్స్ వలనభవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## - పెదకాకాని ఎస్సై రామకృష్ణ



**పెదకాకాని, డిసెంబర్ 27. లక్ష్యం న్యూస్ :**
మాదకద్రవ్యాలు వినియోగం వల్ల యువతభవిష్యత్తు నాశనమవుతుందని పెదకాకాని ఎస్ఐ రామకృష్ణ, తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్. వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, పెదకాకాని సిఐ టిపి. నారాయణస్వామి సూచనలతో శనివారం మండల పరిధిలోని ఉప్పలపాడు ఎం జి ఎస్ ఐటిఐ కాలేజీ నందు విద్యార్థులతో సంకల్పం మాదకదవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రేపటి తరం కోసం గంజాయి రహిత సమాజం ఇదే మా లక్ష్యం, డ్రగ్స్ వద్దు బ్రో అని ప్రతిజ్ఞ చేయించారు. యువత అంతా మంచి నడవడిక ప్రవర్తనతో ఉండాలని, డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యాల రవాణా గురించి కానీ,అమ్ముతున్న వారి గురించి కానీ సమాచారం ఉన్నయెడల పోలీస్ వారికి తెలియచేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మహమ్మారిని తరిమికొడదాం

## -యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో డిఈవో షేక్ శంషుద్దీన్.

**కడప బ్యూరో డిసెంబర్, 27 (లక్ష్యం న్యూస్):**
గంజాయి మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం కడపలోని డీఈవో కార్యాలయంలో యుటిఎఫ్ రూపొందించిన "బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం" అనే కరపత్రాలను డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చాక్లెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రవిప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.పరిమళ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్



**చీరాల డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**
సాధారణ బదిలీలలో భాగంగా చీరాల మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన డానియేలు జోసఫ్ శనివారం స్థానిక శాసనసభ్యులు శ్రీమద్దులూరి మాలకొండయ్యని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎమ్మెల్యే కు పుష్ప గుచ్ఛాన్ని అందించారు. నిబద్ధతతోనూ, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి, చీరాల మునిసిపాలిటీని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కొండయ్య కమిషనర్ కు సూచించారు.

# అభివృద్ధి దిశగా అడుగులు - ఎమ్మెల్యే కొండయ్య





**చీరాల డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**
కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో చీరాల నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని రెండు మండలాలలోని గ్రామాలలో 11 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద నిధులు మంజూరు అయినట్లుగా ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలనే సంకల్పంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. చీరాల మండలం తోటవారిపాలెం, రామకృష్ణాపురం, దేవాంగపూరి గ్రామాల నందు ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 1.50 కోట్లతో శంకుస్థాపన చేసారు. ఇంకా పాపాయిపాలెం రామన్నపేట దేశాయిపేట గ్రామాలలో సిసి రోడ్లకు నిధులు మంజూరైనట్లుగా ప్రకటించారు. ఆయా గ్రామాల గ్రామస్తులు



మాట్లాడుతూ ఎమ్మెల్యే మాల కొండయ్య చొరవతో మా గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు జరగటం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ రజిని, తోటవారిపాలెం గ్రామ అధ్యక్షులు నాగరాజు, రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు బాబు, దేవాంగపురి గ్రామ అధ్యక్షులు లలిత మోహన్, సిద్ది బుజ్జేశ్వరరావు, బూదాటి నాగేశ్వరరావు, యన్. కోటేశ్వరరావు, పూస హరిబాబు , గోపి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు డి.వి. సురేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేసిన సిఐటియు నాయకత్వం



**కడప డిసెంబర్,27 (లక్ష్యం న్యూస్):**
సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలు డిసెంబర్ 31 నుంచి, 2025 జనవరి 4 2026 వరకు ,విశాఖపట్నంలో జరుగుతున్నాయని వీటిని జయప్రదం చేయాలని సిఐటియు ఆఫీసులో మహాసభల,కరపత్రమును శనివారం సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోహర్, శ్రీనివాసులురెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఆల్ ఇండియా మహాసభలు జరగడం మొదటి సారి అని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో విశాఖలో ఆల్ ఇండియా మహాసభలు జరగడం అత్యంత ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవులంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్తు ప్రణాళిక తీసుకోవడం జరుగుతుందన్నారు. చివరి రోజు 4 వ తారీఖు విశాఖలో పెద్ద ఎత్తున ర్యాలీ ,బహిరంగ సభ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభను జిల్లాలో ఉన్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మంగళగిరి ఎకోపార్కు వాకర్స్ కు శుభవార్త!

## -మరోసారి ప్రవేశరుసుం చెల్లించిన మంత్రి నారా లోకేష్

## - ధన్యవాదాలు తెలిపిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు

**మంగళగిరి, డిసెంబరు 27 ( లక్ష్యం న్యూస్)**
మన మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గారు ఎకోపార్కు వాకర్స్ కు మరోసారి శుభవార్త అందించారు. మంగళగిరి ఎకోపార్కులో ఉదయం 6నుంచి 9గంటల వరకు వాకింగ్ కు విచ్చేసేవారికి ఉచిత ప్రవేశం కల్పించేందుకుగాను 2026 సంవత్సరానికి గానూ మంత్రి నారా లోకేష్ గారు తన సొంత నిధులు చెల్లించారు. మంగళగిరి ఎకోపార్కు నిర్వహణ నిమిత్తం అటవీశాఖవారు ఎకోపార్కు సందర్శకులకు ప్రవేశ రుసుం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మంగళగిరి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వాకర్స్ ప్రతినిధులు వాకింగ్ నిమిత్తం ఏకోపార్కులో ఉదయం 6గంటలనుంచి 9గంటల వరకు ఉచిత ప్రవేశం కల్పించాలని గతంలో మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం ఉచిత ప్రవేశం కల్పించడం వీలుకాకపోవడంతో లోకేష్ గారు పెద్దమనస్సుతో తన సొంత నిధులు సుమారు 5లక్షలకు పైగా డిపార్ట్ మెంట్ కు చెల్లించారు. దీంతో 2025 సంవత్సరానికిగానూ ఎకోపార్కులో ఉదయం 6నుంచి 9గంటల వరకు వాకర్స్ కు ఉచితప్రవేశం కల్పించడం జరిగింది. మళ్లీ నూతన సంవత్సరం 2026కు సంబంధించి ప్రవేశ రుసుం చెల్లించాల్సివుంది. ఈ క్రమంలో మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పెద్దిరాజు తదితర ప్రతినిధులు డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్ కు ఇటీవల వెళ్లి మంత్రి నారా లోకేష్ గారి ప్రతినిధులను కలసి విషయాన్ని తెలియజేయడమైంది. వారి ద్వారా మంత్రి లోకేష్ గారి దృష్టికి సమాచారం వెళ్లడం.. వెనువెంటనే 2026 సంవత్సరానికిగానూ రూ. 5లక్షలు డిపార్ట్ మెంట్ కు చెల్లించేందుకుగాను తన సొంత నిధులను మరోసారి వాకర్స్ కోసం చెల్లించారు. మంగళగిరి ఎకోపార్కులో వాకర్స్ ప్రవేశ రుసుం వచ్చే సంవత్సరానికి... అంటే 2026 సంవత్సరానికి కూడా మంత్రి నారా లోకేష్ గారు చెల్లించడం పట్ల మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పెద్దిరాజు, కార్యదర్శి గోలి బాలమోహన్, కోశాధికారి తిరువీధుల నరసింహమూర్తి సంతోషం వ్యక్తంచేశారు. వాకర్స్ తరఫున మంత్రి నారా లోకేష్ గారికి



వారు ధన్యవాదాలు తెలిపారు. మంగళగిరి ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిరోజూ ఉదయం కొంతసేపు వాకింగ్ చేస్తే ప్రయోజనకరంగా వుంటుంది. మన మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారు వాకర్స్ తరఫున తన సొంతనిధులు చెల్లించడం గొప్ప విషయమని, ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తిచేసింది.

# శుభ్రత పరిశుభ్రత



**గోపవరం డిసెంబర్,27 (లక్ష్యం న్యూస్):**
గోపవరం మండలము లోని అన్నీ గ్రామ పంచాయతీల యందు గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడము నిమిత్తం గ్రామాల యందు రోడ్డు ప్రక్కల వున్నటువంటి పేడ కుప్పలు చెత్త దిబ్బలను తొలగించి చెత్త రహిత గ్రామాలుగా (గర్ బాజ్/లేగసీ వేస్ట్ ఫ్రీ) ఏర్పాటు చేయు నిమిత్తం 27 శనివారం నుండి నుండి 05.01.2026 వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను ఏర్పాటుచేయడమైనది. ఇందులో బాగముగా ప్రతి రోజు చెత్త కుప్పాలను తొలగించి పెరుక పోయినటువంటి చెత్తను శుభ్రముగా చేయించి అప్రదేశముల యందు ప్లాంటేషన్ ద్వారా పచ్చదనము గా మార్పు చేయడము జరుగును ఆ చెత్తను ఎస్.డబ్ల్యూ.పిసి కి తరలించి ఎరువులను తయారుచేయించడము జరుగును. 05.01.2026 నాడు గ్రామ పంచాయతీ ల యందు ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేసి చెత్త రహిత గ్రామ పంచాయతీ గా తీర్మానము ప్రకటించడము జరుగును. ఎస్.డబ్ల్యూ.పిసి సెడ్ల యందు నీరు విద్యుత్ మరియు మరుగు దొడ్ల సౌకర్యములను ఏర్పాటు చేయడము జరుగును.

## రేపు మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జనసేన పార్టీలో భారీ చేరికలు



**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)**
ఉపముఖ్యమంత్రి వర్యులు & జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ . ఆదేశాల మేరకు మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రేపు సాయంత్రం జరగనున్న కార్యక్రమంలో, శాసనమండలి సభ్యులు & జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదల నాగబాబు అధ్యక్షతన, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ పెనుకొండ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు జనసేన పార్టీలో చేరనున్నారు. ఈ నేపథ్యంలో, రేపు జరగబోయే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను APMSIDC చైర్మన్ & జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు ఈరోజు సీకే కన్వెన్షన్‌లో స్వయంగా పరిశీలించారు. కార్యక్రమం సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రముఖ ఆర్యవైశ్యులు శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, రేపటి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు.

# ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**-డిసెంబర్ మాసానికి సంబంధించి ఈ నెల 31 న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ.**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప బ్యూరో డిసెంబర్, 27(లక్ష్యం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా అమలు పరచుచున్న ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పథకము క్రింద పంపిణీ చేయు 18 రకాల పెన్షన్లు డిసెంబర్ మాసానికి సంబంధించి డిసెంబర్ 31 వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..డిసెంబర్ నెలకు సంబంధించిన పింఛనులు ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీననే పెన్షన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగినదని, పెన్షన్ లబ్ధిదారులు సామాజిక పెన్షన్లు డిసెంబర్ 31వ తేదీన అందకపోతే 2026 జనవరి 2వ తేదీ (శుక్రవారం) న అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. పింఛనుల పంపిణీ 31 తేదీ నుండి 02-01-2026 జనవరి వరకు జరుగుననన్నారు. డిసెంబర్,2025 నెలకు సంబంధించి 2,55,083 మంది పింఛనుదారులకు రూ.111.10 కోట్లు మంజూరు చేయడం జరిగిదనన్నారు.డి డి ఓ లు మరియు సచివాలయ సిబ్బంది ముందస్తుగానే సంబంధిత బ్యాంక్ మేనేజర్ల వారిని సంప్రదించి 30 తేదీన పించనుల మొత్తము విడుదల కాబడి డ్రా చేయవలసి వున్నదని, కావున పింఛను నగదు మొత్తము డ్రా చేసుకొనుటకు ఈ నెల 30 వ తేదీన తయారీగా వుండవలెనన్నారు.పింఛను పంపిణీ చేయు సిబ్బంది అందరికీ ఈ నెల 31 వ తేదీననే పింఛను మొత్తమును అందచేయబడి సిబ్బంది అందరూ వారు పంపిణీ చేయు సచివాలయ పరిధిలోని క్లస్టర్ నివాసాలకు 31వ తేదీ ఉదయం 7.00 గంటల లోపు పింఛను పంపిణీకి తయారీగా వుండవలెనన్నారు.ఎం పి డి ఓ లు మరియు మునిసిపల్ కమీషనరులు వారి పరిధిలోని పింఛను పంపిణీ చేయు సిబ్బంది అందరిచే పింఛను పంపిణీని 31-12-2025 వ తేదీననే (బుధవారం) 99% పంపిణీ పూర్తి చేయవలెనని జిల్లా కలెక్టరు ఆ ప్రకటన లో తెలిపారు.

# నగరంలో పర్యాటకుల తాకిడి తో ఉదయం నుంచే మ్యూజియంలు తెరవాలని

## ఆదేశాలు జారీ చేసిన వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 28** విశాఖకు పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో వి ఎం ఆర్ డి ఎ పరిధిలో పలు పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శనివారం ఉదయం బీచ్ రోడ్ లో కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం ను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటకులు ఎండలో బారులు తీరటాన్ని గమనించి, వారిని విశ్రాంతి గదిలో సేద తీరాలని సూచించారు. ఆదివారం మాత్రమే ఉదయం నుంచి తెరిచి ఉంచుతామని, మిగిలిన రోజుల్లో మధ్యాహ్నం నుంచి తెరుస్తామని అధికారులు చెప్పటంతో పర్యాటక సీజన్ కావటంతో అధిక సంఖ్యలో పర్యాటకులు బారులు తీరుతున్నారని, అందువల్ల వి ఎం ఆర్ డి ఎ పరిధిలో అన్ని మ్యూజియంలను ఉదయం 10 గంటలనుంచే తెరవాలని ఆదేశించారు. కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం బయట బారులు తీరుతున్న నేపథ్యంలో క్యూ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు రోప్ లని ఉపయోగించాలని సూచించారు. అలానే మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, బీచ్ రోడ్ లో ఉన్న అన్ని మ్యూజియంల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో రక్షిత తాగు నీటిని అందుబాటులోకి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.






# అంతర్జాతీయ యోగ పోటీలు ప్రారంభం - కలెక్టర్.. ఎమ్మెల్యే







**బాపట్ల బ్యూరో డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్** జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా 44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా గురించి మనందరికీ తెలిసిన అంశమేనని అందుకనే మనందరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. తాను కూడా గత 16 సంవత్సరాల నుండి నిరంతరాయంగా యోగా మెడిటేషన్ నుప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తానని తెలిపారు. సమయాభావం వలన యోగాను తనకు అనుకూలంగా కుదించుకొని ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. అంతే కాకుండా తాను క్రికెట్ ప్లేయర్నని క్రికెట్లో తాను వికెట్ కీపర్ గా కొనసాగానని తెలిపారు. వికెట్ కీపర్ ఎంతో క్లిష్టమైన క్యాచ్ లను పట్టుకోవాలంటే శరీరం అందుకు ఎంతగానో సాగుతూ సహకరించాలని, అలా తన శరీరం సహకరించేందుకు, తను రోజూ ప్రాక్టీస్ చేసే యోగ ఆసనాలు ఎంతగానో సహకరించాయని యోగాతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. అనంతరం జిల్లెల్ల మూడి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకున్నారు.

# అన్న క్యాంటీన్ చైర్మన్ గా కౌన్సిలర్ రాయిని హరిత

## - పోపూరి లక్ష్మి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి

**చిలకలూరిపేట, డిసెంబర్ - 27 (లక్ష్యం న్యూస్) :-** తెలుగుదేశం పార్టీ 36వ వార్డు కౌన్సిలర్ రాయిని హరిత కు పదవియోగం దక్కింది. పట్టణంలోని పురుషోత్తపట్నం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ చైర్మన్ గా 36 వ వార్డు కౌన్సిలర్ రాయిని హరితను మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళా నాయకులు రాయిని హరితకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి మాట్లాడుతూ ముందుగా చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు పట్టణ మహిళా నాయకులందరూ తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. 36 వ వార్డు కౌన్సిలర్ రాయిని హరితను పురుషోత్తపట్నం లో ఉన్న అన్న క్యాంటీన్ కు చైర్మన్ గా నియమించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహిళా నాయకులు తెలుగుదేశం పార్టీ కోసం ఎంత కష్టపడుతున్నారు అనేది మా నాయకుడికి తెలుసని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో వారికి వారే సాటి అని ఆమె తెలిపారు.రాయిని హరితకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆమె అన్నారు.తదనంతరం 36వ వార్డు కౌన్సిలర్ అన్న క్యాంటీన్ చైర్మన్ రాయిని హరిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఇంత మంచి పదవిని ఇచ్చి గౌరవించినందుకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తాన్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 5 వార్డులో జీవీఎంసీ జోనల్ కమిషనర్ పర్యటన లో భాగంగా పాల్గొన్న కార్పొరేటర్ మొల్లి హేమలత

**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 27** జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో శనివారం వేకువజామున జోన్-2 కమిషనర్ ఓమ్మి అయ్యప్ప నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత విజ్ఞప్తి మేరకు ఈ పర్యటన సాగింది. స్వతంత్రనగర్, ఎన్టీఆర్ హుదూద్ కాలనీ, ఓజోన్ వ్యాలీ కాలనీ,శారద నగర్.. ప్రాంతాలలో పర్యటించారు.స్థానిక ప్రజలు కమిషనర్కు ,కార్పొరేటర్ కు తమ సమస్యలు తెలియపరిచారు. కార్పొరేటర్ హేమలత ప్రధానంగా వార్డులో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని ముఖ్యంగా ఎన్టిఆర్ హుదూద్ కాలనీలకు జీవీఎంసీ త్రాగునీరు అందించాలని, శారదానగర్ కాలనీ కొండవాలు ప్రాంతాలలో త్రాగునీటి స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, వెలగని వీధి దీపాలు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక వసతుల కల్పనపై జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయిడు కి తెలియజేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలతతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, జీవీఎంసీ అధికారులు,,జనసేన అధ్యక్షులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# శివాజీ పై మండిపడ్డ త్రిముఖ హీరోయిన్ దాసరి సాహితి...

**శివాజీ మాటలు మహిళల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నాయి..... త్రిముఖ హీరోయిన్ దాసరి సాహితి.**

**మచిలీపట్నం డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్** ఇటీవల హీరోయిన్ లు వస్త్రాదరణ పై సీనియర్ నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన త్రిముఖ హీరోయిన్ సాహితీ దాసరి. నటుడు శివాజీ మాటలను విభేదించిన సాహితి. త్రీముఖ సినిమా ప్రమోషన్ లో భాగంగా మచిలీపట్నం వరం సెంట్రల్ మాల్ కు వచ్చిన సాహితీ దాసరి విలేకరులతో మాట్లాడుతూ నటుడు శివాజీ మహిళలపై మాట్లాడిన వ్యాఖ్యలను ఖండించారు. మహిళలు ఎలాంటి వస్త్రాలు ధరించాలో మహిళలకు పూర్తిగా అవగాహన ఉందని దీనిపై శివాజీ ప్రత్యేకంగా ఎవర్ని ఉద్దేశించి మాట్లాడిన అవసరం లేదని ఆమె అన్నారు. ఒకరు బాగున్నారు అని చెప్పడానికి ఇంకొకరిని తక్కువ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. మహిళలు ఇలాగే ఉండాలని నిర్ణయించడానికి ఆయనకు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. ఎవరికి నచ్చినట్టు వారు ఉండటం స్వేచ్ఛకు చిహ్నం అని అన్నారు. శివాజీ మాటలు మహిళల స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని మాట్లాడారు. సినీ రంగంలో వస్త్రధారణ కు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. శివాజీ మాట్లాడిన మాటలను విభేదించారు. దాసరి సాహితీ గతంలో పోలిమేర 1, పొలిమేర 2 సినిమాలో నటించిన అనుభవం ఉంది.

# అన్నమయ్య జిల్లా పై వస్తున్న వదంతులను నమ్మవద్దు

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుంది**

**ప్రజలు ఆందోళన చెందవద్దు**



**రాయచోటి బ్యూరో డిసెంబర్,27 (లక్ష్యం న్యూస్):** అన్నమయ్య జిల్లా ముక్కలు కాబోతోందంటూ సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న వార్తలను నమ్మవద్దని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలను అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, జిల్లా ముక్కలు కాబోతోందంటూ వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర రవాణా యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి

# మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అంధకారమే

**నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ**

**గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్**

**సరియైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**






**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)** మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అంధకారం అవుతాయని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ అన్నారు. గుంటూరు రేంజి ఐజిపి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ పరిధిలో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం నగరంలోని గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి రవాణా విక్రయాలు, వినియోగంపై తమకు గానీ, 1972 కు సమాచారాన్ని అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ పై ప్రజల్లో చైతన్యం కలిగించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ సీఐలు వీరాస్వామి, బ్రహ్మం తో పాటు పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# అన్నమయ్య జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారికి పుష్పగుచ్ఛాలు అందజేసిన ఎస్ఐలు.**





**రాయచోటి, డిసెంబర్,27(లక్ష్యం న్యూస్):** అన్నమయ్య జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు చేపట్టిన పలువురు ఎస్ఐలు ఈరోజు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ని మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఎస్పీ ని కలిసిన వారిలోజె.నరసింహారెడ్డి ఎస్ఐ, గాలివీడు సి.సుస్మిత ఎస్ఐ వీరబల్లి పి.శ్రావణి ఎస్ఐ పెద్దమండెం టి.అనిల్ కుమార్ ఎస్ఐ,తంబళ్లపల్లిశాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాలైన కల్పించండి తిండైనా పెట్టండి

**ఈ ఏడదైనా జనవరి1న జాబ్ క్యాలెండర్ ప్రకటించండి: ఏఐవైఎఫ్ డిమాండ్**

**బద్వేలు డిసెంబర్,27 (లక్ష్యం న్యూస్):** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బద్వేలు ఆర్డీఓ కార్యాలయంలో డిటి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని,జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగ యువతకు 3,000/బి నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందారని ఈ జనవరి ఒకటికైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్లపై పడుతున్నారని మద్యం, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై ఆ మత్తులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ హత్యలన్నీ ప్రభుత్వ వైఫల్య హత్యలేనని ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేషన్ లోన్లు తక్షణమే విడుదల చేయాలని తద్వారా ఉపాధిని కల్పించుకోవడం కోసం ఉపయోగపడుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నేడుతున్నారని దేశం ముందుకు పోవాలంటే అది యువతతోనే సాధ్యమని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా జీవితాలను నాశనం చేస్తున్నారని యువతరం ఆగ్రహం చెందితే ప్రభుత్వాలు ఎలా కూలిపోతాయో బంగ్లాదేశ్, నేపాల్ శ్రీలంక ఇతర దేశాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. తక్షణమే నిరుద్యోగ భృతి అమలు చేసి జనవరి 01 న జాబ్ క్యాలెండర్ విడుదలచేసి నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మరియు నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని అయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు ఏరియా అధ్యక్షులు రామకృష్ణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మునిరత్నం, భరత్ పాల్గొన్నారు.

# చలో విజయవాడ కార్యక్రమానికి తరలి రావాలి

**చల్లపల్లి డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్** సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 29న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సహకార సంఘాల ఉద్యోగులు తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర రవి కుమార్ పిలుపునిచ్చారు. సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘాకాల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 6వ తేదీ నుండి వివిధ రూపాలలో నిర్వహిస్తున్న నిరసనల కార్యక్రమాలలో భాగంగా 29న రాష్ట్ర వ్యాప్త సహకార సంఘ ఉద్యోగులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ధర్నా అనంతరం ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి సహకార సంఘాల ఉద్యోగులు తరలి రావాలని కోరారు.

# వడ్డెర సమస్యలు పరిష్కరించాలి



**గుంటూరు, డిసెంబర్ 27(లక్ష్యం న్యూస్)**

గుంటూరు తూర్పు నియోజకవర్గంబసవతారకరామ నగర్ వడ్డెర కాలనీలో వడ్డెర కుల బంధువుల స్థానిక సమస్యల విషయమై చైర్మన్ ని రావాలని కోరగా,వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావు వడ్డెర బసవతారక నగర్ వడ్డెర కాలనీకి వెళ్లి అక్కడ విధి విధిలో పర్యటించారు.కుల బంధువులు స్థానికుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు.తప్పకుండా స్థానిక గౌ "శాసనసభ్యులు గౌ"పార్లమెంట్ సభ్యులు గౌ "మేయర్ నగరపాలక సంస్థ గౌ"జీఎంసి అధికారులు దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో... స్థానికులు కుల బంధువులు కుల పెద్దలతో పాల్గొన్నారు

# ఆయుధాల పనితీరు పై పరిజ్ఞానం పెంచుకోండి కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

### వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని, ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన జిల్లా ఎస్పీ



**కడప బ్యూరో డిసెంబర్, 27(లక్ష్యం న్యూస్):**

పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కడప నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్ లో పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ బుధవారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో,పాల్గొన్నారు. ఆయుధ నైపుణ్యాలను పరీక్షించారు.ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు.ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను సిబ్బందిని అభినందించారు.అధికారులు సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశశీ చేశారు.ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు.అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీబి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్ జిల్లాలోని,డి.ఎస్పీలు, సి.ఐ లు ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# త్రిముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో సందడి.



**మచిలీపట్నం డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

త్రీముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో వరం సెంట్రల్ మాల్ నందు శనివారం సందడి చేశారు. జనవరి 2 న చిత్రం రిలీజ్ సందర్భంగా రాష్ట్రమంతా త్రిముక చిత్రం ప్రమోషన్ చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రం యూనిట్ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హీరో యోగేష్ మాట్లాడుతూ బందరు తన స్వగ్రామం అని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంగా కొనసాగుతున్న చిత్రం అన్ని అంశాలు తో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.సన్నీ లియోన్ ,షకలక శంకర్, జెమిని సురేష్ సినీ ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు. 5 భాషలలో ఈ సినిమా రిలీజ్ కు సిద్ధంగా ఉందన్నారు. ప్రేక్షకులు త్రిముఖ సినిమాను ఆదరించాలని కోరారు.డేబ్యూ సినిమాతో మచిలీపట్నంకు యోగేష్ ప్రేక్షకులను అలరించనున్నారు.

# అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి



**గుంటూరు డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**

నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, ఆహారం సరఫరా అనంతరం శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందని, కొందరు క్యాంటీన్ లోపల స్థలం సరిపోక కాంపౌండ్ లోపల కూర్చొని భోజనం చేస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రూ.35 లక్షల అల్ట్రా సౌండ్ ల్యాబ్ ప్రారంభం.



**డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్ నందిగామ**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో శనివారం నాడు రూ.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన అల్ట్రా సౌండ్ ల్యాబ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, కూటమి నేతలు, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఏడు ప్రభుత్వ ఆసుపత్రులకు అల్ట్రా సౌండ్ ల్యాబ్‌లను మంజూరు చేయగా అందులో నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్ ఒకటిగా ఎంపిక కావడం ఆనందకరమని తెలిపారు. ఇందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి నందిగామకు అల్ట్రా సౌండ్ ల్యాబ్ మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అల్ట్రా సౌండ్ ల్యాబ్ ద్వార

# అగ్నిప్రమాద బాధితులకు వెంకట్రామ్ సహాయం

**- గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో దుస్తులు, దుప్పట్లు సహాయం**

**- జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.11వేలు సహాయం**

**- బీజేపీ ఆధ్వర్యంలో బియ్యం కట్ట సహాయం**

**చల్లపల్లి: ఆ డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో అగ్ని ప్రమాద బాధితులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. తోటవారిబజారులో నివసిస్తున్న వెలగం అనురాధకు చెందిన పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. శనివారం ఆమెను వెంకట్రామ్ పరామర్శించి గ్రామీణ యువజన వికాస సమితి ద్వారా తనవంతు సహాయంగా దుప్పట్లు, దుస్తులు అందచేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు



గృహనిర్మాణ శాఖ ద్వారా ప్రభుత్వ అధికారులు నూతన గృహం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ నాయకుల ద్వారా రూ.పది వేలు ఆర్థిక సహాయాన్ని, బీజేపీ మండల అధ్యక్షుడు అడపా రవి 25కిలోల బియ్యంలను వెంకట్రామ్ చేతులమీదుగా అనురాధకు అందచేశారు. ప్రముఖ న్యాయవాది తుటారం ప్రసాద్ రూ.వెయ్యి సహాయం అందచేశారు.భర్త చనిపోయిన తరువాత ఆర్థిక పరిస్థితి దెబ్బతిని తన ఇద్దరు కుమార్తెల చదువుకు ఇబ్బంది పడుతున్నామని అనురాధ చెప్పింది. పెద్ద కుమార్తె డిగ్రీ ఆపేయగా, రెండో కుమార్తె చదువుకు సైతం ఇబ్బంది పడుతున్నట్లు చెప్పింది. అనురాధ కష్టాన్ని, ఆవేదనను విన్న వెంకట్రామ్ చదువు ఆపవద్దని అనురాధ కుమార్తెలకు సూచించారు. విద్యాభ్యాసం కోసం దాతల సహాయం సమకూర్చుతామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, పీఏసీఎస్ చల్లపల్లి చైర్మన్ బొందలపాటి వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, కూటమి నాయకులు రావి రాజేశ్వరరావు (రాజు), నల్లమోతు వీరయ్య, గోళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు ఆహ్లాద కేంద్రాలుగా భాసిల్లాలి

**గుంటూరుడిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**

నగరంలోని పార్క్ ల్లో పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ మరమత్తులు ఎప్పటికప్పుడు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్టీసి కాలనీ, కాకానీ రోడ్, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఆర్టీసి కాలనీలోని పార్క్ ని పరిశీలించి మాట్లాడుతూ, పార్క్ లో ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్, వాకింగ్ ట్రాక్ మరమత్తులను తక్షణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్క్ లో మొక్కలు ఎండి పోవడం గమనించి, పార్క్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్క్ లో విధులు కేటాయించబడిన వారిదే



పచ్చదనం పెంపు భాధ్యత అని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసి కాలనీ మెయిన్ రోడ్ లో ఆక్రమణలు, ప్లాన్ లేకుండా జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి, సంబందిత పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులపై అసహనం వ్యక్తం చేసి, నిర్మాణాల పనులను నిలుపుదల చేయాలని, సదరు ప్రాంతంతో పాటు కాకాని రోడ్ లో కూడా డ్రైన్, రోడ్ ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, పారిశుధ్య పనుల పర్యవేక్షణకు విధులు కేటాయించబడిన స్పెషల్ అధికారులు ఉదయం, మధ్యాహ్నం పారిశుధ్య పనులను పరిశీలించి, నివేదిక ఇవ్వాలన్నారు. ఉదయం సమయంలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, మధ్యాహ్న సమయంలో ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో గ్యాంగ్ వర్క్ ద్వారా సెక్రటరీలు దగ్గర ఉండి డ్రైన్ల శుభ్రం చేపట్టాలని ఆదేశించారు. కమర్షియల్ సంస్థలు, హోటల్స్ వ్యర్థాలను నేరుగా డ్రైన్ లోకి వదిలితే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

**పెదకాకాని, డిసెంబర్27. లక్ష్యం న్యూస్:**

స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ లేనంతగా కార్మిక వర్గం తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటోందని, కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పూర్తిగా హరిస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. ఈనెల 31 నుండి వచ్చేనెల 4 వరకు విశాఖలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభ, 4న ర్యాలీ, బహిరంగ సభ జయప్రదం కోసం మండలంలో ప్రచార జాతా చేపట్టారు. జాతాను సుందరయ్య నగర్ లో శివాజీ ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించపోగా కొత్త సమస్యలు తెస్తున్నాయని, ఉద్యమాలను అణచాలని చూస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక కార్మికులు అర్థాకలితో అలాంటిస్తుంటే కార్పొరేట్ల - ఆస్తులు




వంద రెట్లు పెరుగుతున్నాయని, అసమానతలు, పేదరికం ఎన్నడూ లేని స్థాయికి చేరాయని, కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని విమర్శించారు. ఈ విధానాలకు ప్రత్యామ్నాయాలను సిఐటియు జాతీయ మహాసభలో రూపొందిస్తారని చెప్పారు. లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకూ పోరాడతామన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ సహ అన్నిప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కారు చోకగా కట్టబెడుతూ కార్మిక వర్గాన్ని రోడ్డుకి లాగుతుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్ల పేరుతో కాలరాస్తున్నారని అన్నారు. సకల సంపదలను సృష్టించేది కార్మికవర్గం ఒక్కటేనని, అయినా వీరు పాలకులకు పట్టడం లేదని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటంలో భాగంగా జరిగే సిఐటియు జాతీయ మహాసభ జయప్రదానికి కార్మికవర్గమంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతా మండలంలోని అన్ని గ్రామాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బురదగుంట సాంబయ్య ఏ నాగేశ్వరావు జెట్టి రాజలక్ష్మి ఎం సాంబయ్య డి లక్ష్మీకాంతమ్మ పార్వతి షేక్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు

# పార్టీలో, పాలనలో మహిళల భాగస్వామ్యం.. ప్రగతికి.. ప్రజా సంక్షేమానికి దోహదం : ప్రత్తిపాటి

**- నరసరావుపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమరా రమాదేవి అభినందించిన ప్రత్తిపాటి.**

**- అన్నాక్యాంటీన్ల నూతన చైర్మన్లు, తెలుగు మహిళా నాయకురాలను సన్మానించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ - 27 (లక్ష్యం న్యూస్ ):-**

తెలుగుదేశం పార్టీ పదవులు, ప్రభుత్వ విభాగాల నియామకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి ఎనలేని దోహదం చేస్తుందని, తెలుగు మహిళల శక్తియుక్తులు ప్రపంచానికి తెలిసేలా చేసిన నాయకుడు చంద్రబాబు అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. శనివారం తనతో మర్యాదపూర్వకంగా సమావేశమైన నరసరావుపేట లోక్ సభ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇటీవల నియమితురాలైన అమరా రమాదేవి, పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లకు కొత్తగా నియమింపబడిన చైర్మన్లు పాములపాటి శివమ్మ, రాయని హరిత, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల లను, ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని మహిళా నాయకులు నిలబెట్టుకోవాలని, ప్రజాసేవతో పాటు సమస్యల పరిష్కారం. రాష్ట్రాభివృద్ధిలో తమదైన పనితీరు కనబరచాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుమహిళల సమర్థతపై మంచి నమ్మకం ఉందన్న ప్రత్తిపాటి, వారి శక్తియుక్తులు రాష్ట్రపురోగతికి ఉపయోగపడాలన్నదే ఆయన అకాంక్ష అన్నారు. తమకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్న మహిళా నేతలు తమ ఎంపికకు కారకులైన ప్రత్తిపాటిని సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల పదవులు పొందిన తెలుగు మహిళా నాయకులకు నియోజకవర్గ వర్గ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత, ప్రధాన కార్యదర్శి గుదే అంజలి, అంగన్వాడీ నియోజకవర్గ ఎస్.హచ్.జి నల్లమోతు ఉదయ లక్ష్మీ, పట్టణ అధ్యక్షురాలు కునాల ప్రమీల లనుఅభినందించి,సన్మానించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల



రవి, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీ పరిధిలోని కూడళ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## స్థానిక నాయకులతో కలిసి నాలుగు కూడళ్ల కు శంకుస్థాపన చేసిన కమిషనర్

**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)తాడేపల్లి:**

రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్లను అధునాతన హంగులతో తీర్చిదిద్దటం జరుగుతుందని కమిషనర్ అలీం బాషా అన్నారు. శనివారం ప్రకాశం బ్యారేజ్ లోటస్ ఎదురుగా ఉన్న కూడలి, ఉండవల్లి సెంటర్ కూడలి, ముగ్గురోడ్డు సాయిబాబు గుడి దగ్గర ఉన్న కూడలి, ఎర్రబాలెం డాన్ బాస్కో స్కూల్ దగ్గర కూడళ్ల అభివృద్ధి పనులకు స్థానిక కూటమి నాయకులతో కలిసి కమిషనర్ అలీం బాషా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అలీం బాషా మాట్లాడుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పాదచారుల భద్రతతో పాటు సులభంగా వెళ్లడం, వాహనవేగం తగ్గడం, ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా ఎంటీఎంసీ పరిధిలోని కూడళ్లను అధునాతన హంగులతో తీర్చిదిద్దటం జరుగుతుందని చెప్పారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలో ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దటమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ బాగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి పట్టణం టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి రూరల్ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు దాసరి కృష్ణ, తాడేపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, తాడేపల్లి రూరల్ జనసేన అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి ధారదాసు, టీడీపీ సీనియర్ నాయకులు అకుల ఉమామహేశ్వరరావు, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, అద్దంకి మురళి, మేకా పుల్లారెడ్డి, బూదాల రవికుమార్, బెజ్జం రామకృష్ణ, జి.నాగేశ్వరరావు, షేక్ మస్తానయ్య, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ చాంద్ బాషా, వల్లభపురం పీటర్ పాల్, కొరపాటి విజయ్, సైకం సాంబయ్య, కొమరం చిన్నా బుచ్చయ్య, దర్శి హరికృష్ణ , అన్నెం కుసుమా,సైకం నిలిమా, కాటబత్తుని నిర్మల, బక్కా లావణ్య, ఆదిలక్ష్మి, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ప్రయోజనాలే నూతన పాలకవర్గం పరమావధి కావాలి : ప్రత్తిపాటి

- గుంటూరు మిర్చి యార్డ్ నూతన ఛైర్మన్ కు మాజీమంత్రి ప్రత్తిపాటి సూచన.
- ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా సమావేశమైన కుర్రా అప్పారావు.
- తొలిసారి చిలకలూరిపేట ప్రాంతానికి యార్డ్ ఛైర్మన్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు.



**చిలకలూరిపేట డిసెంబర్ - 27 (లక్ష్యం న్యూస్):-**
రాష్ట్ర మిర్చి రైతుల ప్రయోజనాలు, క్రయవిక్రయాల్లో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మిర్చి క్రయవిక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కూటమిప్రభుత్వానికి రైతాంగంలో మంచిపేరు వచ్చేలా పనిచేయాలని ప్రత్తిపాటి నూతన ఛైర్మన్ కు సూచించారు. గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా నియమితులైన కుర్రా అప్పారావు శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసి, మర్యాదపూర్వకంగా ఆయనతో సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అప్పారావును సన్మానించి, అభినందించిన ప్రత్తిపాటి, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా యార్డ్ కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు.

**గత ప్రభుత్వంలో రైతుల యార్డుకు వెళ్లడానికే భయపడ్డారు.**

గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు, అవినీతి వ్యవహారాలకు కేంద్ర బిందువుగా మారిన మిర్చియార్డుకు వెళ్లడానికే రైతులు భయపడ్డారని, తమ పంటఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి కూడా కమీషన్లు చెల్లించాల్సిన దుస్థితి ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. పాదర్శక, ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వంలో ఎలాంటి మోసాలు, సమస్యలు లేకుండా రైతుల్లో చెరగని ముద్రపడేలా నూతన పాలకవర్గం తమ పనితీరుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు ప్రతి రైతూ గర్వంగా ఇది మా యార్డ్ మా ప్రభుత్వం అనుకునేలా నూతన పాలకవర్గం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నదాత ప్రయోజనాలే పరమావధిగా కొత్త పాలక వర్గం వినూత్నసంస్కరణలు చేపట్టాలని సూచించారు. గతంలో మన్నవ సుబ్బారావు హాయాంలో రైతులకు ఉపయోగపడేలా, కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వ ఆశీస్సులతో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా వివాదరహితుడు, రైతుపక్షపాతి అయిన కుర్రా అప్పారావు నియామకానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు , జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొండ్రుగుంటూ శ్రీను, గంగా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పిల్లి కోటేశ్వరరావు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ అడ్వయేజరీ కమిటీ మెంబెర్ గా కాండ్రు భాను కిషోర్



**గుంటూరు సిటీ డిసెంబర్ 27(లక్ష్యంన్యూస్)**
భారత దేశ ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్లో భాగం అయిన హిందీ అడ్వైజరి కమిటి మెంబెర్ గా భారతీయ జనతా పార్టీ నాయకులు అయిన మంగళగిరి కి చెందిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రచారక్ అయిన కాండ్రు భాను కిశోర్ ఎన్నిక కాబడినందుకు నియామక ప్రతి పత్రాన్ని గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు అందించడం జరిగింది. తిరుపతి రావు భాను ని అభినంధించి నిబద్ధతో హిందీ భాషా అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. మెంబెర్ గా కాబడిన భాను కిశోర్ మాట్లాడుతూ, కమిటీ నియమ నింభందలను అనుసరించి, హిందీ భాషా అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఇంకాఈ నియామకానికి కారణం అయిన బి. జె. పి. రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ బి. జె. పి. రాష్ట్ర అధ్యక్షులు పీ.ఎ.చీ మాధవ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు బీజేపీ రాష్ట్ర, జిల్లా పెద్దలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏపీ రాష్ట్ర కిసాన్ మోర్చా +ూ^ఎ సుబ్బారావు గుంటూరు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాస రావు , జిల్లా కోశాధికారి ఆమతి వెంకట రమణ, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీకే హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు




**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి పట్టణంలోని చింతక్రింది కనకయ్య బాలుర ఉన్నత పాఠశాలలో 1999–2000 (మిలీనియం బ్యాచ్ ) విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 28వ తేదీ ఆదివారం జరుగుతుందని పూర్వ విద్యార్థులు తెలిపారు. పదవ తరగతి చదువుకుని 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు. హైస్కూల్ ఆవరణలోని ఆడిటోరియంలో ఆదివారం ఉదయం పది గంటలకు సిల్వర్ జూబ్లీ వేడుకలు ప్రారంభమవుతాయని, 1999–2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు.

# ఆర్త జనుల సేవతో కృష్ణారావుకు సమున్నత ఖ్యాతి











**-ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్**

**-ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**

**అవనిగడ్డ(లక్ష్యం న్యూస్)**
దివిసీమ ఉప్పెనలో కుటుంబ సభ్యులను కోల్పోయి కన్నీరుమున్నీరు అవుతున్న ఆర్త జనులను నేనున్నానంటూ అక్కున చేర్చుకుని ఆదుకున్న కృష్ణారావుకది సమున్నత ఖ్యాతి లభించిందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మోపిదేవి మండల టీడీపీ నాయకులు కొల్లి మురళీ, మోపిదేవి నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణారావు సేవలు స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ అభాగ్యుల సేవలోనే నిజమైన దైవసేవ దాగి ఉందని ఏసుక్రీస్తు బోధనల ప్రకారం దివిసీమ ఉప్పెన బాధితులైన వేలాది మంది అభాగ్యులకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో అనేక రోజుల పాటు ఆకలి తీర్చి, వారి గ్రామాలను పునర్నిర్మించి ఉప్పెన బాధితులకు కొత్త జీవితాన్ని అందించిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. సమాజానికి సేవ చేయటం ద్వారానే సుస్థిర ఖ్యాతి లభిస్తుంది అనేందుకు కృష్ణారావు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. పేదలకు వస్త్రదానంఈ సందర్భంగా ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ రూ.ఇరవై వేలు వ్యయంతో 45మంది నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వేములపల్లి సురేష్ ను మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఐవీఎం నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాధపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ్, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, బాలు శ్రీనివాస్, లింగం బాబూరావు, సిద్ధాబత్తుల హరినాధబాబు, అడపా వెంకటేశ్వరరావు, ముళ్లపూడి శ్రీను, కూరాకుల శివప్రసాద్, ఆకుల సీతామహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం బందరు నగరాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుతాం.

## బందరులో ప్రతి వీధిలో రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తాం




**మచిలీపట్నం డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**
బందరు నగరానికి నూతన శోభను చేకూరుస్తానని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం నగరంలోని గిలకలదిండి 20వ డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మచిలీపట్నం 20వ డివిజన్ గిలకలదిండిలో డ్రైనేజ్, మంచి నీటి పైపులైన్, గ్రామీణ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 2014–19 మధ్య కాలంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టాం.. గిలకలదిండి ప్రాంత ప్రజలకు తాగు నీరు పంపిణీ చేయడం కోసం వాటర్ ట్యాంకు నిర్మిస్తే.. దాన్ని వినియోగించుకో లేదన్నారు. తాజాగా రూ.30లక్షల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. . నియోజకవర్గంలో డ్రైనేజ్ పనుల కోసం ఇప్పటికే రూ.12 కోట్లు ఖర్చు చేశాం. నగరంలో మురుగునీటి వ్యవస్థకు సంబంధించి అక్కడక్కడ వదిలేసిన కాలువలను అనుసంధానం చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి 13 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. అమృత్ 2.0 పథకం కింద మరో రూ.70 కోట్ల వ్యయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయబోతున్నామన్నారు. అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి నూతన శోభ తీసుకొస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ , మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ , రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్ , స్థానిక నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్, రమేష్, లోగిశెట్టి స్వామి, ఇలియాస్ పాషా, బచ్చుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంటును ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**
నేషనల్ కాలేజీలో జరుగుతున్న బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ –2025 ను ప్రారంభిస్తున్న రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 28-12-2025

# రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు





**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)**

రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన వైవి సుబ్బారావును జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జై కాపునాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో శనివారం ఆటోనగర్ లోని ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రైతాంగ సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ... ఏ పార్టీలో అయినా కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తిరుమల శెట్టి కొండలరావు కాపు సంఘం తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు జనసేన పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కొండలరావుకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ... రైతే దేశానికి వెన్నుముక అని, అటువంటి రైతుల యొక్క సంక్షేమం కోసం కిసాన్ మోర్చా తరపున సుబ్బారావు కృషి చేయాలని కోరారు. ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తుందని కొనియాడారు. అభివృద్ధి పనుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పోటీ పడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై కాపు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహమాటం అనిల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోట సాంబశివరావు, బిజెపి మండల అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, హిందీ ప్రచార జాతీయ సలహా మండలి సభ్యులు కాంద్రు భాను కిషోర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి నాగేశ్వరరావు, జై కాపునాడు నాయకులు రాఘవ, జనసేన నాయకులు విక్టర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగలకుదురులో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ శంకుస్థాపన





**తెనాలి డిసెంబరు 27( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహానికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మహిళ కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, తెదేపా జిల్లా నాయకులు పిల్లి మాణిక్యరావు, జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. హెచ్.సి.వి. అధినేత కరణం వెంకటేశ్వరరావు కాంస్య విగ్రహ నిర్మాణానికి 3 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు.

# విద్యుత్ అదనపులోడు క్రమబద్ధీకరించుకోవాలి

**తెనాలి డిసెంబరు 27 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**



అదనపు లోడు వాడుకునే గృహ విద్యుత్ వినియోగదారులు 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరించుకోవాలని, తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. డిసెంబర్ 31 సాయంత్రం ఐదు గంటల వరకు సమయం ఉన్నదని, వెబ్ సైట్ లో కానీ, మీసేవ లేదా రెవెన్యూ కార్యాలయంలో రుసుము చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు. తెనాలి, పొన్నూరు పట్టణాలతో పాటు కొల్లిపర చేబ్రోలు, పొన్నూరు కాకుమాను, పెదనందిపాడు గృహ విద్యుత్ వినియోగదారులకు ఈ అవకాశం ఉందన్నారు. గడువులోపు 1250 రూపాయలు, జనవరి ఒకటి నుండి 20250 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# శ్రీవారి మ్యాట్రెస్ స్టోర్ ప్రారంభం



**గుంటూరు డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**

అరండల్ పేట 14/1వ లైన్ లో శనివారం నూతనంగా శ్రీవారి మ్యాటర్ స్టోర్ ఆరంభమైంది .స్టేట్ టెక్నాలజీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, స్టోర్ ను ప్రారంభించారు .స్టోర్ లోని పిల్లోస్ ఇతర హోం డెకరేట్ ఐటమ్స్ ను పరిశీలించారు. నిర్వాహకులైన భాగస్వాములు, మాధవ్, యుగంధర్ తదితరులను అభినందించారు. స్టోర్ను నగరవాసులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా ఐటమ్స్ పై అందిస్తున్న 30% రాయితీని ప్రారంభం సందర్భంగా ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్, ఆర్గనైజర్స్ మాధవ్, యుగంధర్ పిలుపునిచ్చారు. అధునాతన హోం డెకరేట్ డెకరేట్స్ను అందుబాటు ధరల్లో, నాణ్యవంతంగా అందించడం జరుగుతుందని వివరించారు. ఉచితహోమ్ డెలివరీ సైతం అందుబాటులో ఉంచినట్లు ప్రభాకర్ తో పాటు మాధవ్ యుగంధర్ వెల్లడించారు.

# ప్రాణం నీది.. భద్రత మా బాధ్యత...!! జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.

**రాయచోటి,డిసెంబర్,27(లక్ష్యం న్యూస్):**



అన్నమయ్య జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా,వాహనదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ను, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ను భారంలా కాకుండా, ప్రాణరక్షణ కవచంలా భావించాలి. రోడ్డు ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాలలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాల వల్ల లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల వాహనం నుండి బయట పడటం వల్ల జరుగుతున్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుంది. మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురుచూస్తుందని గుర్తుంచుకోండి. జిల్లాలోని అన్ని పట్టణ మరియు గ్రామీణ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులకు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలి. ఫ్లెక్సీలు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి వీలైన చోట్ల సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్పీ కోరారు.

# ఘనంగా కెఎల్ యూనివర్శిటీ 15వ స్నాతకోత్సవం..

## 5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం.. 44 బంగారు పతకాలు.. 40 రజత పతకాలు..



**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)**

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ 15వ స్నాతకోత్సవం శనివారం నాడు వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. స్నాతకోత్సవం కార్యక్రమానికి నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా అధ్యక్షులు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. టాటా మెమోరియల్ సెంటర్, ముంబై ఎమ్డీ, ఐఏపీ పీడియాట్రిక్ హీమాటోఆంకాలజీ విభాగ చైర్ పర్సన్ ప్రొఫెసర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా హాజరయి విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ మాట్లాడుతూ తనను కెఎల్ వర్శిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందన్నారు. మీకు ఉద్యోగం కావాలా లేక కెరీర్ (వృత్తి)కావాలా? అని విద్యార్థులను ప్రశ్నించారు. ఉద్యోగం మీ బిల్లులను చెల్లిస్తుంది, మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది, మీ ప్రాథమిక అవసరాలను తీర్చేలా చేస్తుందని అన్నారు. కానీ ఒక కెరీర్ (వృత్తి) అవన్నీ చేస్తుంది, వాటితో పాటుగా మీకు ఉద్దేశ్యం, ఆశయం, వాటిని కొనసాగించాలనే కలని కూడా ఇస్తుందన్నారు. ఒక ఉద్యోగంలో, మీరు మీ నుండి అడిగినది చేస్తారు. ఒక కెరీర్ (వృత్తి) లో మీరు ఆశించిన దానికంటే ఎక్కువగా ఏమి చేయగలరో మీరు కనుగొంటారని చెప్పారు. ఒక ఉద్యోగం మిమ్మల్ని 9 నుండి 5 వరకు పనిచేసే అనేక మందిలో ఒకరిగా ఉంచుతుందన్నారు. ఆ 9 నుండి 5 గంటలు ముఖ్యమైనవని కెరీర్ (వృత్తి) నిర్ధారిస్తుందన్నారు. సాయంత్రం 5 తర్వాత కూడా అభివృద్ధి చెందడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తుందన్నారు. ఈ రోజు మీ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని నేను మీకు మరోసారి గుర్తు చేయాలనుకుంటున్నాను అన్నారు. ఇది ఒక అద్భుతమైన అధ్యాయానికి ముగింపును, మరింత ముఖ్యమైన అధ్యాయానికి ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. నేను కూడా ఒకప్పుడు మీరు ఇప్పుడు ఉన్న స్థితిలోనే ఉన్నాను, అక్కడి నుండి ఇక్కడికి ప్రయాణం చాలా ప్రయోజనకరంగా ఉందన్నారు. మార్గంలో నేను ఎవరో రూపొందించిన, నా విజయానికి ఎంతో దోహదపడిన విలువలు మరియు సూత్రాల సమితిని నేను అనుసరించాను అని తెలిపారు. తన జీవితంలో మరొక మార్గదర్శక సూత్రం సమయపాలన అని అన్నారు. సమయపాలన అనేది ప్రణాళిక, దూరదృష్టి మరియు క్రమశిక్షణతో సహా అనేక లోతైన లక్షణాలను ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతీదీ త్వరగా కదిలే యుగంలో, వృథా అయిన ఒక నిమిషం కూడా చాలా పొడవుగా అనిపించవచ్చు అన్నారు. సమయానికి ఉండటం ఇతరుల పట్ల మరియు మీ స్వంత నిబద్ధతల పట్ల గౌరవాన్ని చూపుతుందన్నారు. ప్రతి తరం ఒక సామాజిక దురాచారాన్ని అంతం చేసిందన్నారు. అవినీతిని అంతం చేసే తరం కావాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నిజాయితీగా జీవించడానికి, దేశ అభ్యున్నతి కోసం పనిచేయడానికి మిమ్మల్ని మీరు అంకితం చేసుకోవడానికి ఇప్పుడు కంటే మంచి క్షణం మరొకటి లేదని తెలిపారు.

### గ్రాడ్యుయేట్ల నుండి విలువ సృష్టికర్తల వరకు..

చాన్సలర్ శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు..కెఎల్ యూనివర్శిటీ చాన్సలర్ శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు మాట్లాడుతూ ఈ వేడుక కేవలం విద్యా విజయ వేడుక కాదు, ఇది పరివర్తన క్షణం అని అన్నారు. విద్యార్థులు మీ జీవితంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని మూసివేస్తూనే, బాధ్యత, అవకాశం మరియు అవకాశంతో నిండిన మరొక అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ రోజు ప్రదానం చేయబడిన ప్రతి డిగ్రీ అనేక సంవత్సరాల కృషి, క్రమశిక్షణ, పట్టుదల మరియు వృద్ధిని సూచిస్తుందన్నారు. మొత్తం కెఎల్ ఇఎఫ్ సోదరభావం తరపున, ఈ మైలురాయిని చేరుకున్నందుకు మీలో ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను అని తెలిపారు. విద్యార్థులు ఈ రోజు పట్టభద్రులవుతున్నప్పుడు విద్య స్నాతకోత్సవంతో ముగియదనీ, అది అక్కడే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలన్నారు.. ఇప్పుడు నిజంగా ముఖ్యమైనది ఏమిటంటే మీరు మీ అభ్యాసాన్ని, మీ నైపుణ్యాలను, మీ విలువలను వాస్తవ ప్రపంచంలో ఎలా అన్వయించుకుంటారనేదే చాలా ప్రాముఖ్యమైన అంశమని అన్నారు. మీలో చాలా మంది ఉపాధి ద్వారా మీ వృత్తిపరమైన ప్రయాణాలను ప్రారంభిస్తారు. కెఎల్ యూనివర్శిటీ నిరంతరం అత్యుత్తమ ప్లేస్మెంట్ ఫలితాలను అందిస్తుందని నేను గర్వంగా చెప్పగలను. వరుసగా 20 సంవత్సరాలుగా, ఆసక్తి ఉన్న విద్యార్థులందరికీ మేము 100 శాతం ప్లేస్మెంట్ను సాధించామన్నారు. ఉపాధి అనేది ఒకే ఒక మార్గం – వ్యవస్థాపకత మరొకటి, అంతే శక్తివంతమైన మార్గం అని పేర్కొన్నారు. నేటి ప్రపంచానికి ఉద్యోగార్థులు మాత్రమే కాదు, ఉద్యోగాల సృష్టికర్తలు, నూతన ఆవిష్కర్తలు కూడా అత్యవసరం అని అన్నారు. భారతదేశ అభివృద్ధి గాథను, సంస్థలను నిర్మించే, సాంకేతికతలను అభివృద్ధి చేసే ధైర్యం, సృజనాత్మకతతో సామాజిక సవాళ్లను పరిష్కరించే వారు వ్రాస్తారని ఉద్ఘాటించారు. కెఎల్ ఇఎఫ యొక్క ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ను మీతో తీసుకెళ్లండంటూ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. మీరు క్యాంపస్ను భౌతికంగా విడిచిపెట్టినప్పటికీ, కెఎల్ యూనివర్శిటీ మీ కోసం నిర్మించిన పర్యావరణ వ్యవస్థను మీరు వదిలిపెట్టలేరని అన్నారు. మా సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ (సిఐఐఇ) ద్వారా, స్టార్టప్లు , వ్యవస్థాపక వెంచర్లను కొనసాగించాలనుకునే గ్రాడ్యుయేట్లకు మద్దతు ఇవ్వడానికి కెఎల్ ఇఎఫ్ ఒక బలమైన వేదికను సృష్టించిందన్నారు. వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారదివర్మ మాట్లాడుతూ ఈ 15వ స్నాతకోత్సవంలో తమ వర్శిటీలో పట్టభద్రులైన స్కాలర్ల విజయాలను తాము గర్వంగా జరుపుకుంటామన్నారు. తమ వర్సిటీ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు దేశ విదేశాల్లో రు.75 లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఇందులో 184 మంది పి. హెచ్. డి, 700 పైగా పోస్ట్ గ్రాడ్యుయేషన్, 4 వేల 5 వందల పైగా అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. వీటిలో 340 ఎంబీఏ, 105 ఎం.టెక్, 40 లా, 3200 బీ.టెక్, 12 బీ.ఆర్క్, 48 బీ.ఫార్మ్, 330 బీసీఏ, 325 బీబీఏ, 37 బీకామ్, 18 బీఎస్సీ (వీసీ), 25 బీఏ, 180 బీఎస్సీ అగ్రికల్చర్, 14 ఎం.ఫార్మసీ, 32 ఎం.ఎస్సీ (కెమిస్ట్రీ), 220 ఎంసీఏ డిగ్రీలు ఉన్నాయి. ఈ డిగ్రీలను ప్రత్యక్షంగా ప్రదానం చేయనున్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 44 మంది విద్యార్థులకు బంగారు, 40 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించిన్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులలో ప్రతి ఒక్కరూ జ్ఞానం, అంకితభావం మరియు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాము విద్యార్థుల ఆనందాన్ని పంచుకుంటామన్నారు. బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులకు, ప్రో–ఛాన్సలర్, ప్రో వైస్–ఛాన్సలర్లు, రిజిస్ట్రార్, డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, విశిష్ట అధ్యాపక సహోద్యోగులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ రోజు సగర్వంగా పట్టభద్రులవుతున్న నాయకులు, ఆవిష్కర్తలను పెంపొందించడంలో వీరందరి అచంచలమైన నిబద్ధత కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమానికి కోనేరు సత్యన్నారాయణ గారు అధ్యక్షత వహించారు. సంధాత కర్త, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావులు వ్యవహరించారు. కార్యక్రమంలో కెఎల్ ఇఎఫ్ కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచనలత, ఉపాధ్యక్షులు శ్రీ కోనేరు రాజా హరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, ప్రో చాన్సలర్, వైస్ చాన్సలర్, ప్రో వైస్ చాన్సులర్లు, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్ లు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘాల ధర్నా







**విజయవాడ డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005 ను రద్దుచేసి ఆ స్థానంలో పేదల హక్కులను ఫెడరల్ వ్యవస్థను రద్దుచేసి 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన ద్రోహం చేసిన కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వ దుర్మార్గానికి వ్యతిరేకంగా 2005 చట్టాన్ని యధా ప్రకారంగా అమలు చేయాలని ఈరోజు ధర్నా చౌక్ లో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది అనంతరం చలో లోక్ భవన్ కు బయలుదేరడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందలాది మంది పోలీసులు మోహరించారు. అనంతరం పోలీసు అధికారులు వ్యవసాయ కార్మిక రైతు సంఘాల నాయకులతో చర్చించి నాయకత్వాన్ని గవర్నర్ దగ్గరికి తీసుకొని పోవడంతో ఆందోళన విరమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వి వెంకటేశ్వర్లు ఆవుల శేఖర్ మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శులు కే ప్రభాకర్ రెడ్డి కే వి వి ప్రసాద్ ఉభయ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దడార సుబ్బారావు కోటేశ్వరరావు కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు సీనియర్ రైతు సంఘం నాయకులు వై. కేశవరావు, మర్రాపు సూర్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి శివ నాగరాణి, కోట కళ్యాణ్ ఈ అప్పారావు పిల్లి రామకృష్ణ వి అన్వేష్,పవన్ పాల్గొన్నారు

# పట్టణ శివారులలో ఉన్న బ్రిడ్జిల్ని సుందరవణంగా తీర్చేదిద్దాలి

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు



**చిలకలూరిపేట, డిసెంబర్ – 27 (లక్ష్యం న్యూస్):-**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు శనివారం ఉదయం పురపాలక సంఘం కమీషనర్ పతి శ్రీహరి బాబు ను కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. వినతి పత్రం యొక్క ముఖ్య ఉద్దేశం పట్టణ రహదారులు,ప్రధాన కూడళ్లు పరిశుభ్రంగా ఉన్నాయి. శివారు ప్రాంతాల్లో, వోగేరు వాగు ఇరువైపుల,గణపువరం వంతెన,ఒంగోలు బ్రిడ్జి,పసుమర్రు వంతెన, బ్రహ్మంగారి గుడి వంతెన ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టణంలో నుండి విలువడే మురుగు నీరు వాగులో ప్రవహించే నీటిలో కలిసి కలుషితం అవుతుంది. దీంతో ప్రజలకు, జంతువులకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి పట్టణాన్ని సుందరంగా ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ చంద్రపట్ల సీతారామాంనేయులు, సహకార్యవాహ వెలంపల్లి శ్రీరాములు, పోలూరు శ్యాం మోహన రావు,పర్యావరణ ప్రముఖ్ కూనిశెట్టి ప్రసాద్,కబళా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

ఆదివారం 28-12-2025

# మున్సిపల్ కార్పొరేషన్ వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

**నగర సమీపంలో 18 గ్రామాల విలీనానికి కౌన్సిల్ తీర్మానం ఆమోదం**

**శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంపై వాదోపవాదాలు**

**గుంటూరు డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్ )**

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంరసవత్తరంగా సాగింది. ప్రతిపాడు నియోజకవర్గంలోని గ్రామ సభల ద్వారా ఆమోదం పొందిన 11 గ్రామాలను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి తద్వారా గ్రేటర్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ గా మరియు మిలీనియం సిటీ గా రూపాంతరం చెందుటకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది.గ్రేటర్ గుంటూరు గా మారటానికి 11 పంచాయితీలు జొన్నలగడ్డ,వెంగళాయపాలెం, దాసుపాలెం, లాలుపురం, చల్లవారిపాలెం, మల్లవరం, చిన్నపలకలూరు, తురకపాలెం, తొక్కవారపాలెం, గొల్లవారిపాలెం, ఓబుల్నాయుడుపాలెం వంటి గ్రామాలు విలీనం చేస్తే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మొత్తానికి అభివృద్ధికిబాటలువేసినట్లువుతుంగని సభలో ప్రతిపాడు ఎమ్మెల్యే గోర్ల రామాంజనేయులు తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆ మేరకు కౌన్సిల్లో సుదీర్ఘ చర్చ సాగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రతిపాదనకు స్వపక్షం నుంచి, అలాగే విపక్షం నుండి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా స్వపక్షం నుండి కార్పొరేటర్ బుజ్జి మాట్లాడారు. విలీనం ద్వారా నగరానికి ఇప్పటికే తాగునీటి సమస్య ఏర్పడిందని,మరోసారి పరిసర ప్రాంత గ్రామాలు విలీనం అయితే సమస్య జటిలమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ,అందుకు రూరల్ పరిధిలోని కార్పొరేటర్ బాలాజీ అభ్యంతరం వ్యక్తం చేశారు. విలీనం గ్రామాలకు నీరు అందించడం వలన, పాత నగరవాసులకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. అలాగే విలీనం ద్వారా గ్రామాలకు అధునాతన మౌలిక సౌకర్యాలు, కోట్ల రూపాయల లో సమకూరుతున్నట్లు ప్రకటించారు. అలాగే కార్పొరేషన్ కు కూడా ఆదాయం వస్తుందని చెప్పారు. అలాగే విపక్షంలోని వైసీపీకి చెందిన వజ్ర బాబు తో పాటు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడారు. 18 గ్రామాల విలీనం చేసేటప్పుడు శాస్త్రీయంగా పరిశీలించి, అన్ని విధాల సమీక్షలు జరిపి, విలీనం చేస్తే బాగుంటుందన్నారు. కేవలం హడావుడిగా విలీనం చేస్తే తద్వారా అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే నజీర్, గళ్ళ మాధవి కూడా మాట్లాడారు. విలీనానికి తమకు అభ్యంతరం లేదని, అలాగే నగర పరిధిలో ఉనఅగత్తారపాడు ,తక్కెళ్ళపాడు వంటి ప్రాంతాలను కూడా విలీనం చేస్తే బాగుంటుందని అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ లో సరిపడా సిబ్బంది లేరని, సమస్యలు వస్తున్న విషయాన్ని కూడా అధికారులు, ప్రభుత్వం



గుర్తించాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు. అనంతరం నగర కమిషనర్ మేయర్ రవీంద్ర మాట్లాడారు. ప్రస్తుతం 11 గ్రామాల తో పాటు మరో ఏడు గ్రామాలైన కాకాని మండలంలోని పెదకాకాని, వెనిగళ్ళ, తక్కెళ్ళపాడు, తాడికొండ మండలంలోని లామ్ గ్రామం, జొన్నలగడ్డ, వట్టి చెరుకూరు మండలంలోని కొర్నెపాడు,రూరల్ లోని వెంగలయపాలెం గ్రామాలను కూడా విలీనం చేసేందుకు తీర్మానంలో ప్రతిపాదించారు. అనంతరం తీర్మానం ఆమోదం పొందినట్లు మేయర్ రవీంద్ర ప్రకటించారు. అంతకుముందు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిపై తీవ్ర చర్చ జరిగింది. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు, పాలకవర్గం తీసుకుంటున్న చర్యలపై విపక్ష వైసిపి కార్పొరేటర్లు నిలదీశారు. భూసేకరణ జరపకుండానే, సైడ్ కాలువల నిర్మాణాన్ని, పైపులైన్ల నిర్మాణాన్ని తొలగించకుండానే బ్రిడ్జి నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించారని నిలదీశారు. బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రశ్నించారు. కారణాలనుబయటపెట్టాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, బ్రిడ్జిని సత్వరమే నిర్మించేలా నగరపాలక సంస్థ, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలనిడిప్యూటీ మేయర్ కార్పొరేటర్ వజ్రా బాబు ,వెంకటరెడ్డి రాజలత తదితరులు డిమాండ్ చేశారు. అందుకు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ బుజ్జి అభ్యంతరం వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో బ్రిడ్జిని ఎవరు పట్టించుకోలేదని ,తమ ఎంపీ దగ్గరుండి నగరంలోని శంకర్ విలాస్ బ్రిడ్జి ,నందివెలుగు బ్రిడ్జి ,సంజీవయ్య నగర్ బ్రిడ్జి ,ఎన్నర్ రింగ్ రోడ్డు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు సేకరించి ,పనులు ప్రారంభించిన ఘనత తెలుగుదేశం ,కుటమి ప్రభుత్వాన్ని దేనిని గుర్తు చేశారు. అందుకు వైసిపి కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. తాము శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం గురించి మాట్లాడుతూఉంటే, ఇతర విషయాలు మాట్లాడవద్దని బుజ్జి కి సూచించారు. అనంతరం నగర కమిషనర్ ,మేయర్ జోక్యం చేసుకొని బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని, తీసుకుంటున్న చర్యలను వివరించడంతో ,అధికార ,విపక్ష సభ్యులు శాంతించారు. అనంతరం నగరంలోనిఅనధికారికంగా నిర్వహిస్తున్న ప్రచార హోర్డింగ్ ఏజెన్సీల అక్రమాలను కార్పొరేటర్ వెంకటరెడ్డి ప్రశ్నించారు. నగరంలో హోర్డింగులు ఎన్ని ఉన్నాయి? ఎవరి నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్కు బకాయిలు చెల్లించార లేదా అన్న అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కమిషనర్ ఇచ్చిన వివరణతో సభ్యులు ముఖ్యంగా వైసీపీ సభ్యులు శాంతించారు. అనంతరం పలు అంశాలపై ,మౌలిక సమస్యలపై చర్చ సాగింది. కార్పొరేషన్ కాలపరిమితి మరో మూడు నెలల్లో ముగియనుండడంతో, నేలకు ఒకసారి కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని సభ్యులు ప్రతిపాదించారు. అందుకు మేయర్ రవీంద్ర అంగీకరించారు. నగరంలోని శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూమిని అందించేందుకు వ్యాపారులను ఒప్పించేందుకు, న్యాయ సమస్యలను తొలగించేందుకు ,అన్ని పార్టీల కార్పొరేటర్లతో ఒక కమిటీ వేయాలన్న డిప్యూటీ మేయర్ వజ్రబాబు ప్రతిపాదనకు మేయర్ అంగీకరించారు. త్వరలో కమిటీ ఏర్పాటు చేసి వ్యాపారులను ఒప్పించి బ్రిడ్జి నిర్మాణానికి ఎదురవుతున్న ఆటంకాలను తొలగించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అనంతరం డిప్యూటీ మేయర్ సజన జన్మదినం సందర్భంగా సభ్యులంతా కేక్ కట్ చేసి పంచుకొన్నారు. మేయర్ రవీంద్ర కమిషనర్ ,శ్రీనివాసులు కార్పొరేటర్లు సజలకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ప్రతిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు గ్రామాల విలీన తో వచ్చే ప్రయోజనాలను ,ఆర్థిక నిధులను వివరించారు.విలీనం చేయాలనే గ్రామాలు ఇప్పటికే సాంకేతికంగా అభివృద్ధి చెందాయఅన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని 25 వేల మంది నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వటం కోసం కార్పొరేషన్ పరిధిలో స్థలం లేక ప్రతిపాడు నియోజకవర్గంలోని వట్టి చేరుకూరు మండలంలో కొర్నిపాడు గ్రామంలో 400 ఎకరాల స్థలాన్ని తీసుకొని కేటాయించడం జరిగిందన్నారు.గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలము లేక గుంటూరు రూరల్ మండలంలోని వెంగళాయపాలెం గ్రామంలో 60 ఎకరాల భూమిని సేకరించి ఆరువేల చిట్కో గృహాల సముదాయాలను నిర్మించి కార్పొరేషన్ పరిధిలోని పేదలకు కేటాయించడం జరిగిందన్నారు.ఇప్పటికే విలీనం చేయాలన్న గ్రామాలలో మౌలిక వసతులు సమృద్ధిగా వున్నాయిఅన్నారు.ప్రతిపాడు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారికి ప్రక్కనే ఇ.ఎస్.ఐ ఆసుపత్రి కి కేంద్రం అనుమతి ఇచ్చింగన్నారు.గ్రేటర్ గుంటూరుగా చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు వస్తాఏన్నారు.నగరంలో 11 గ్రామాలు విలీనం చేస్తే నగర విస్తృతి పెరుగుతుంది, అభివృద్ధికి బాటలు వేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకోవచ్చుఅన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు కార్పొరేటర్లు,వివిధ హోదాల్లోగల మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వివాహితుడు మృతి

## కలత చెందిన తండ్రి రైలు కిందపడి ఆత్మహత్య

## శోకసముద్రంలో బేతేలు పురం గ్రామం







**తెనాలి డిసెంబరు 27 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో )**

పంట పొలంలో ఎరువులు తోలేందుకు ట్రాక్టర్ పై వెళుతుండగా కిందగా ఉన్న విద్యుత్ తీగల తగిలి, అట్లూరి సునీల్ 26 అనే వ్యక్తి మృతి చెందగా, కుమారుడి మృతికి కలత చెందిన తండ్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వేమూరు మండలం, బేతేలు పురం గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అట్లూరి సునీల్ 26, గ్రామంలోని పంట పొలంలో ఎరువులు తోలేందుకు ట్రాక్టర్ పై వెళుతుండగా, కిందగా వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి, విద్యుత్ షాక్ తో సునీల్ మృతి చెందాడు, దీంతో గ్రామస్తులు, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ వేమూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద, పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కుమారుడి మృతి కి కలత చెందిన మృతుడి తండ్రి అట్లూరి వెంకయ్య, సమీపంలో వెళుతున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బేతేలు పురం గ్రామం యావత్తుశోకసముద్రంలో మునిగిపోయింది, మృతుడు సునీల్ కు ఈ మధ్యనే పెళ్లి అయిందని, భార్య 8 నెలల గర్భిణీతో ఉందని, గ్రామస్తులు చెబుతున్నారు. ఈ మేరకు వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రత్తిపాటి ని మర్యాదపూర్వకంగా

## కలిసిన అమరా రమాదేవి

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలు



చిలకలూరిపేట డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్ ):- తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అమరా రమాదేవి నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దుశ్యాలవా,పుష్పగుచ్చం తో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమర రమాదేవి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన మాజీ మంత్రి శాసనసభ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు నా హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ మహిళ విభాగమును మరింత బలోపేతం చేస్తూ పల్నాడు జిల్లాలో మహిళా నాయకత్వాన్ని పటిష్టం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభకాంక్షలు

**గుంటూరు, డిసెంబర్ 27(లక్ష్యం న్యూస్)**

మన గుంటూరు నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి షేక్ సజీలా గారి జన్మదినం సందర్భంగా నగర పాలక సంస్థ లోని కౌన్సిల్ హాల్ నందు గుంటూరు నగర మేయర్ శ్రీ కోవెలమూడి రవీంద్ర నాని గారి సమక్షంలో గుంటూరు తూర్పు శాసనసభ్యులు శ్రీ మొహమ్మద్ నసీర్ అహ్మద్ గారు,గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు శ్రీమతి గళ్ళా మాధవి గారు,ప్రత్తిపాడు శాసనసభ్యులు శ్రీ బూర్ల రామాంజనేయులు ఐఏయస్ గారు, యమ్ ఎల్ సి చంద్రగిరి యేసురత్నం గారు, నగర కమీషనర్ శ్రీ పులి శ్రీనివాసులు గారు, టిడిపి,జనసేనా,బిజెపి కార్పొరేటర్లు నగర పాలక సంస్థ అధికారులులి అంగరంగ వైభవంగా షాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛములు ఇచ్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# మున్నంగి గ్రామంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం... ఎస్ఐ ఎన్ సి ప్రసాద్




**కొల్లిపర డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని మున్నంగి గ్రామంలో ఎస్ఐ ఎన్ సి ప్రసాద్ ఆధ్వర్యంలో లిపల్లెనిద్రలి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో గ్రామ సమస్యలపై చర్చించిన కొల్లిపర ఎస్సై యన్.సి ప్రసాద్ . కొల్లిపర పోలీసులు శనివారం మున్నంగి గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్రకు విశేష స్పందన లభించింది. పోలీసులు – పల్లెనిద్ర అనేది ఒక మంచి కార్యక్రమం. పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలతో మమేకమై, వారి సమస్యలను వినేందుకు, వారి విశ్వాసాన్ని గెలుచుకునేందుకు నిర్వహించే ఒక మహోన్నతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా, గ్రామాల ప్రజలు పోలీసులపట్ల మరింత నమ్మకం కలిగి, వారికి సహకారం అందిస్తారు. అంతేకాకుండా, పోలీసులు నేరాలను ముందస్తుగా తెలుసుకునేందుకు వీలవుతుంది. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా, పోలీసులు గ్రామస్థుల సమస్యలను తెలుసుకోవడం, వారిలో చట్టాల పట్ల అవగాహన కల్పించడం, చిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో శనివారం కొల్లిపర పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, తెనాలి డీఎస్పీ బి.జనార్ధనరావు మరియు తెనాలి రూరల్ సీఐ ఎస్కే. నాయబ్ రసూల్ సూచనలతో కొల్లిపర ఎస్ఐ యన్.సి ప్రసాద్ తన సిబ్బందితో శనివారం రాత్రి మున్నంగి గ్రామంలో గ్రామస్థుల సమక్షంలో బస చేసి, శాంతిభద్రతల గురించి గ్రామపెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్ సి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ సమాజం మరియు చట్టం అమలు మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నంలో, గుంటూరు జిల్లా పోలీసులు రాత్రులు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మార్గదర్శకత్వంలో 'పల్లెనిద్ర' అనే గ్రామ బస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వారి స్థానిక సమస్యలను అర్థం చేసుకుని, వివిధ నేరాలపై, ముఖ్యంగా సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ చొరవ గ్రామీణ ప్రజలకు పోలీసింగ్ పట్ల నమ్మకాన్ని కలిగిస్తుందని మరియు వారి సహకారంతో పోలీసులు నేరాలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుందని ఎస్సై ప్రసాద్ అన్నారు. కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నంగి గ్రామంలో ఎస్సై ప్రసాద్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. గ్రామస్తులతో వారి సమస్యలను చర్చించి, సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నివారించారు. ఈ సమావేశంలో, సీసీ కెమెరాల అవసరాన్ని ప్రజలకు ఆయన నొక్కిచెప్పారు. అంతేకాకుండా భద్రతను పెంచడానికి గ్రామస్తులు తమ ఇళ్ళు, వ్యాపార సంస్థలు మరియు దేవాలయాలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోలీసులకు నివేదించబడిన ఏవైనా సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర యస్.ఐ ప్రసాద్, ఏఎస్ఐ ప్రసాద రావు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి నగర్, ప్రగతి నగర్ లలో కార్బన్ సర్చ్



**గుంటూరు డిసెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నగరంలోని స్వర్ణ భారతి నగర్, పాత గుంటూరు ప్రగతి నగర్లలో శనివారం పోలీసులు కార్బన్ సర్చ్ నిర్వహించారు. ఆయా కాలనీలోనిఇంటింటా తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేని 57 ద్విచక్ర వాహనాలను స్వర్ణ భారతి నగర్ లో స్వాధీనం చేసుకున్నారు. అలాగే తొమ్మిది ఆటోలను సీజ్ చేశారు. ఆరుగురు రౌడీషీటర్లు ముగ్గురు సస్పెక్ట్ కేసుదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు .అలాగే పాత గుంటూరు ప్రగతి నగర్ లో కార్బన్ సర్చ్ నిర్వహించారు. అనుమతులు లేని 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక ప్రజలను, నేరాలపై, నేరస్తుల కథలిక లపై ఆరా తీశారు. గంజాయి వంటి మాగత వినియోగానికి పాల్పడిన, అమ్మిన, కొనిన సమాచారం అందించాలని కోరారు. అలాగే శాంతి భద్రతలకు విఘాతం కల్పించే రౌడీషీటర్లు, ఇతర వ్యక్తుల సమాచారాన్ని తమ హెల్ప్ లైన్ నెంబర్ 112 కు ఫోన్ చేసి తెలపాలని చెప్పారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వకుల్ జిందాల్, స్థానిక డిఎస్పీలు, సిఐలు ప్రకటించారు. మాదకద్రవ్య రహిత ,గంజాయి రహిత, డ్రగ్స్ రహిత జిల్లాగా గుంటూరును నిలిపే క్రమంలో కార్బన్ సర్చను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎంపీఎల్ -4 లో అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్ లతో నైపుణ్యాన్ని చూపుతున్న మంగళగిరి క్రీడాకారులు

**– నారా లోకేష్ క్రీడాప్రాంగణంలో 7వ రోజు కొనసాగిన మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్**

మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)మంగళగిరి బోగి ఎస్టేట్ లోని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఏడవ రోజు 10 జట్టుల మధ్య ఐదు మ్యాచ్ లు నిర్వహించగా లయన్స్ వారియర్స్ టీమ్, ఫ్లాష్ మాన్ టీమ్, రైడర్స్ లెవెన్, సులోచన సీసీ, నో మాన్స్ లాండ్ టీంలు విజయం సాధించాయి,ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన కూటమి నాయకులు,రేపు 10 జట్టుల మధ్య ఐదు మ్యాచ్ లు నిర్వహించనున్నట్ల ఆర్గనైజర్స్ తెలిపారుఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్





కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు

# రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో 9 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

**– గర్భాశయ క్యాన్సర్‌పై పోరాటానిక ముందడుగు వేసిన రోటరీ**

**– వెయ్యి మంది బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా**



**మంగళగిరి డిసెంబర్ 27 ( లక్ష్యం న్యూస్)**రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి బాలికలను రక్షించే ఉద్దేశంతో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లిఆధ్వర్యంలో ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు వేయునున్నట్లు రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ తెలిపారు.శనివారం వడ్డేశ్వరం దీపక ప్రాంగణం లోబ్రౌచర్ స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ, మున్సిపల్, ఎడెడ్, జిల్లా పరిషత్ ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న 9 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ టీకాలను 2026 జనవరి 7,8,9 తేదీలలో ఒక రోజు ఉచితంగా వేయునున్నట్లు తెలిపారు.సుమారు వెయ్యి మందికి పైగా బాలికలకు టీకా వేయునున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ చైర్మన్ జంగాల వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి 9 నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ఈ ప్రమాదకర వ్యాధి నివారణకు రెండు మోతాదులుగా హెచ్‌పీవీ టీకాను తీసుకోవాలని అన్నారు.సుమారు రూ.50 లక్షల రూపాయల వ్యయంతో, తల్లిదండ్రుల అనుమతితో పూర్తిగా ఉచితంగా రోటరీ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో టీకా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ అంశంపై అవగాహన పెంచుకొని తమ పిల్లలను ప్రాణాంతక వ్యాధి నుంచి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి పాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్ కాట్రగడ్డ శివన్నారాయణ,బోర్డు సభ్యులు శెట్టి కేశవ రావు, పలగాని శ్రీకాంత్,ఉండేలచంద్ర ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.డిసెంబర్ 31వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తల్లిదండ్రుల నుండి అంగీకార పత్రం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వివరాలకు 9948074365,9703934444,9032331199, 8466812222, సంప్రదించవచ్చు అని తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO